
# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 12 నవంబర్ 2025 | 16 పేజీలు



## పరిహారం.. పరిహాసం..!



- నష్టపోయిన రైతుకు దక్కని చేయూత
- 33 శాతం నష్టం జరిగితేనే అర్హత
- చిన్నకారు రైతులను ఆదుకునేదేవరు
- నష్టపోయిన పంటలు చూసేందుకు
- ముఖం చాటేసిన వ్యవసాయాధికారులు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: ఖరీఫ్ సీజన్ లో ప్రతి యేటా భారీ వర్షాలు కురిసి పంటలన్ని వరద పాలవుతుండగా, రైతు మాత్రం అప్పుల పాలవుతు న్నాడు. ఆరుగాలం శ్రమించి కష్టపడిన పంట చేతికి వచ్చే సమయా నికి అకాల వర్షాలు రైతు ల ఆశలపై నీళ్ల చళ్ళుతున్నాయి. అదేవిధంగా ఈ ఏడాది కూడా రెండుసార్లు కురిసిన భారీ వర్షాలకు పంటలను వివిధ రకాలుగా గాయపరిచాయి.

2లో



దిశ సమావేశంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్

## అభివృద్ధి పనుల్లో తగదు

# నిర్లక్ష్యం

- రోడ్లు బ్రిడ్జి నిర్మాణాలు ఎందుకు చేయడం లేదు
- కేంద్ర నిధులు వాపసు వెళ్లే ప్రమాదం ఉంది
- కేంద్ర పథకాలు ప్రజల దరిచేరాలి
- అధికారుల సమన్వయంతో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

అభివృద్ధి పనుల్లో నిరక్ష్యం వహించ వద్దని కేంద్ర నిధులు వాపసు వెళ్లే ప్రమాదం ఉందని అధికారులు సమన్వయంతో పనులు చేయాలని నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారూ? మంగళవారం జగిత్యాల జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ ) సమావేశం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. దిశ కమిటీ చైర్మన్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ ముఖ్య అతిధిగా హాజరై జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి అడిగి అధికారులను అడిగి తెలుసుకున్నారు. యూఐడిఎఫ్, ధాన్యం కొనుగోల్లు, అమృత్ 2.0, పిఎం సూర్య ఘర్, ముద్ర లోన్, స్త్రీనిధి, పిఎం విశ్వకర్మ, పిఎం ఈజిపి, పిఎం ఎఫ్ఎంఎఫ్, నేషనల్ హెల్త్ మిషన్, గ్రామీణ సడక్ యోజన, ఎన్ఎల్ఎం, ఎన్ ఎప్టిఎస్ పలు కేంద్ర పథకాలపై దిశ కమిటీ సభ్యులు ఏ. భిక్య నాయక్, వడ్డెపెల్లి శ్రీనివాస్, పాత రమేష్, ఎర్ర లక్ష్మిలతో కలిసి సమీక్షించారు.

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త




## భౌ భౌ..
# భయం భయం

- కనగర్తిలో కుక్కల దాడిలో ఇద్దరికీ తీవ్ర గాయాలు
- ఆస్పత్రిలో చేరిన క్షతగాత్రులు
- సుప్రీం కోర్టు ఆదేశాలను యంత్రాంగం అమలు చేసేనా
- భయందోళనలో స్థానికులు

కోనరావుపేట, ప్రభాతవార్త: పల్లెల్లో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. పాదచారులు, వాహనదారులపై దాడు లకు పాల్పడుతు న్నాయి. వీటి బారినపడి పలువురు గాయాలపాలు అవుతున్నారు. జిల్లాల్లో ఇటీవల వీధి కుక్కల బెడద అధికమైంది. వీధులు, ఉద్యానాలు, రహదారులపై గుంపులుగా సంచరిస్తుండడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ప్రతి వీధిలోపదుల సంఖ్యలో కుక్కలు గుంపులుగా సంచరిస్తూ పాద చారులపై దాడులకు పాల్పడుతున్నా పట్టించుకునే వారేకరువైయ్యారు పంచాయతీ అధికారులు, సిబ్బంది తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

2లో



## బతుకులు కూల్చకండి ఎమ్మెల్యేగారూ..!

ఎమ్మెల్యేకు ఎన్టీపీసీ బూడిద బాధితుల నిలదీత



2లో

గోదావరిఖని, ప్రభాతవార్త: "మీ తిరుపతితో మాకేం సంబంధం? గొడవలుంటే మీరూ మీరూ చూసుకోండి. గుళ్ల కూల్చినట్లు మా బ్రతుకులు కూల్చకండి. నీ సంపాదనకు మా బూడిదే దొరికిందా? అందరి పొట్టా కొట్టి ఏం సాధిస్తావ్ ఎమ్మెల్యేగారూ! మమ్మల్ని బ్రతకనివ్వండి" అంటూ రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌ను ఎన్టీపీసీ బూడిద ఆధారంగా జీవనం సాగించే బాధితులు నేరుగా నిలదీశారు.





## చత్తీస్‌ఘఢ్‌లో
# ఎన్‌కౌంటర్

- ఆరుగురు మావోయిస్టులు మృతి..?..
- కొనసాగుతున్న కాల్పులు.. హిడ్మా తల్లిని కలిసిన చత్తీస్‌గఢ్ హోం మంత్రి విజయ్ శర్మ

2లో

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: చత్తీస్‌గఢ్ అటవి ప్రాంతంలో మావోయిస్టులే లక్ష్యంగా విశృత కూబింగ్ జరుగుతుంది. ఒక పక్క భారీగా లొంగుబాట్లు జరుగుతుండగా మరో పక్క ఎదురుకాల్పులు జరుగుతు న్నాయి. తాజా నేషనల్ అటవీ ప్రాంతంలో మంగళవారం భద్రతా బలగాలకు మావోయి స్టుల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి.

# పరిహారం.. పరిహాసం..!

పంటలు నష్టపోయిన రైతుకు దక్కని చేయూత
33 శాతం నష్టం జరిగితేనే అర్హత
చిన్నకారు రైతులను ఆదుకునేదెవరు
నష్టపోయిన పంటలు చూసేందుకు ముఖం చాటేసిన వ్యవసాయాధికారులు



**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** ఖరీఫ్ సీజన్ లో ప్రతి యేటా భారీ వర్షాలు కురిసి పంటలన్నీ వరద పాలవుతుండగా, రైతు మాత్రం అప్పుల పాలవుతున్నాడు. ఆరుగాలం శ్రమించి కష్టపడిన పంట చేతికి వచ్చే సమయానికి ఆకాల వర్షాలు రైతు ల ఆశలపై నీళ్లు చల్లుతున్నాయి. అదేవిధంగా ఈ ఏడాది కూడా రెండుసార్లు కురిసిన భారీ వర్షాలకు పంటలను వివిధ రకాలుగా గాయపరిచాయి. కొన్నిచోట్ల పంటలు భారీగా దెబ్బతినగా మరికొన్ని చోట్ల స్వల్పంగా దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో 10 నుంచి 32 శాతం వరకు పంట నష్టపోయిన రైతులు ప్రభుత్వ నిబంధన వల్ల నష్టపరిహారం పొందడానికి అవకాశం లేకుండా పోతుంది. వ్యవసాయాధి కారులు నష్టపోయిన పంటలను చూడకుండానే పంటలు ప్రభుత్వం విధించిన నిబంధనల ప్రకారం నష్ట పోలేదని అంచనాకు వచ్చారు. మొంథా తుఫాన్ రెండు రోజుల పాటు పంటలను, రైతాంగాన్నీ ఆగం చేసిన, ఎలాంటి పంట నష్టం జరుగలేదని వ్యవసాయాధికారులు చెప్పడం విడ్డురంగా ఉంది. వరి పంట, పత్తి పంటలు నీట మునిగి, వరద ఉధృతికి పంట కొట్టుకు పోయిన అధికారులకు కనిపించడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా లో 2.34 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయగా, 1.84 లక్షల ఎకరాల్లో వరి పంట, 46,385 ఎకరాల్లో పత్తి పంట సాగు చేశారు. మండలం లో వరి పంట 17 వేల ఎకరాలు, పత్తి పంట 4800 ఎకరాల్లో సాగుచేశారు. సీజన్ ప్రారంభంలో స్వల్పంగా కురవడంతో రైతులు సాగును ముందుకు తీసుకుపోవడానికి ఇబ్బందులకు గురయ్యారు. రైతుల అష్ట కష్టాల ఫలితంగా పంటలు ఎదుగుతున్న క్రమంలో ఆగస్టులో భారీ వర్షం కురిసింది. అక్టోబర్లో మొంథ తుఫాన్ వల్ల జిల్లాలో రికార్డు స్థాయి లో వర్షాలు కురిసాయి. వర్షాలు గంగా కాకుండా తక్కువ మయంలో ఎక్కువ వర్షం దంతో వరద బీభత్సం జరిగింది. ఈ భారీ వానలు పంట పొలాలపై విరుచుకుపడ్డాయి. వర్షం తీవ్రంగా కురవడంతో పొట్ట కొచ్చిన పంటలు దెబ్బతిన్నాయి, నెలకు ఒరిగిపోయాయి. ఇక కోత కోసి తేమశాతాన్ని తగ్గించడానికి రోడ్లపై, మార్కెట్ యార్డు, ఐకెపి సెంటర్ల లో ధాన్యం అరబోశారు. వివిధ రకాల ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు నష్టపోయినప్పుడు ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి, అండగా నిలబడడానికి నష్టపరిహారాన్ని అందజేస్తుంది. ఇందులో భాగంగా 33 శాతం కన్న పంట ఎక్కువగా నష్టపోయిన రైతులను మాత్రమే బాధితులుగా గుర్తి స్తుంది. వారి పంట పొలాలను విస్తీర్ణాన్ని ఎంపిక చేస్తుంది. మరికొన్ని పరిశీలించి 33 శాతం కన్నా ఎక్కువగా నష్టపోయినట్లు అనిపిస్తే ఏఈవోలు వీటి ద్వారా పంటల నష్టాన్ని అంచనా వేసి, నివేదికను రూపొందించి అధికారులకు అందజేస్తారు. భారీ వర్షాలు కురిసిన సందర్భంలో వరద నీరు పంట పొలాల్లోకి నేరుగా ప్రవహిస్తుంది. రాలిన గింజలను ముంచేస్తుంది. కొన్ని సందర్భాల్లో కొన్ని సందర్భాల్లో పంట పొలాల్లో ఇసుక మేటలు. ఏర్పడతాయి. ఈ సందర్భాలలో నష్టపోయిన పంటలు స్పష్టంగా కనిపించవు. కొన్ని నష్టాలు శాస్త్రీయ అంచనాలకు అందవు. అశాస్త్రీయ అంచనాలు రైతులకు మేలు కలిగించవు. పంట సాగు చేసిన రైతులకు మాత్రమే ఎంత పంట వేసింది, ఎంత నష్టం వచ్చిందోకొంత అవగాహన ఉంటుంది. వారి అవగాహనను అధికారులు పరిగణనలోకి తీసుకోరు. ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కో తీరుగా వర్షం కురుస్తుంది. ప్రభుత్వం శాస్త్రీయంగా నష్టం అంచనాను వేయాలి. ఎంత నష్టపోతే అంత నష్ట పరిహారాన్ని అందించాలి. నెలల తరబడి కష్టం చేసి పంట పండిస్తే వానలు దెబ్బతీస్తున్నాయి. పెట్టిన పెట్టుబడులు కూడా మట్టి కొట్టుకుపోతున్నాయి. వ్యవసాయం చేసి ఏం లాభం అనిపిస్తుంది. వానదెబ్బలు తగిలినప్పుడు సర్కారు అండగా నిలిస్తేనే వ్యవసాయం పండుగ అవుతుంది, లేకుంటే దండుగ అవుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి నష్టపోయిన పంటలకు పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## బతుకులు కూల్చకండి ఎమ్మెల్యేగారూ!

రామగుండం ఎమ్మెల్యేకు ఎన్టీపీసీ బూడిద బాధితుల నిలదీత ....

**గోదావరిఖని, ప్రభాతవార్త:** "మీ తిరుపతితో మాకేం సంబంధం? గొడవలుంటే మీరూ మీరూ చూసుకోండి. గుళ్ల కూల్చినట్లు మా బ్రతుకులు కూల్చకండి. నీ సంపాదనకు మా బూడిదే దొరికిందా? అందరి పొట్టా కొట్టి ఏం సాధిస్తావ్ ఎమ్మెల్యేగారూ! మమ్మల్ని బ్రతకనివ్వండి" అంటూ రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌ను ఎన్టీపీసీ బూడిద ఆధారంగా జీవనం సాగించే బాధితులు నేరుగా నిలదీశారు. తమ ఊరి బూడిద చెరువు టెండర్ల విషయంలో తమకు అన్ని హక్కులు ఉన్నప్పటికీ, ఎమ్మెల్యే తమ పనులను అడ్డుకుంటున్నారని బాధితులు ఆరోపించారు. స్థానిక పోలీసులు సైతం ఎమ్మెల్యేకే వత్తాసు పలుకుతున్నారంటూ మంగళవారం వారు ఖనిసిపిఖిని కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు....

**శిఖండి తరహాలో కొత్త మనుషులు: బాధితుల ఆవేద....**

అనంతరం, ఎఫ్.సి.ఐ. క్రాస్ రోడ్డులోని హనుమాన్ ఆలయ ఆవరణలో మీడియాతో మాట్లాడిన బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గత వారం రోజులుగా తమ పనిని తాము చేసుకోనీకుండా అడ్డుపడొద్దని స్థానిక ఎమ్మెల్యేను, పోలీసులను వేడుకుంటున్నామని తెలిపారు. "మా పని మమ్మల్ని చేసుకోనీకుండా శిఖండి తరహాలో రోజుకో కొత్త మనిషిని మామీదకు పంపుతున్నాడు. మా ఊరి మొత్తం బూడిదను ఆయనొక్కడే అమ్ముకోవాలని చూస్తున్నాడు. దానికోసమే మమ్మల్ని నానా ఇబ్బందులకు గురిచేస్తున్నాడు" అని ఆరోపించారు. ఇందులో భాగంగానే పెంచాల తిరుపతి అనే తన అనుచరుని పేరును బూచీగా చూపి, సోమవారం ఓ ఖిడొంగ ధర్నాఖి పెట్టించినట్లు వారు స్పష్టం చేశారు.....

**దొంగెవరో తేలాలంటే మా ఊరికి రండి: ఎమ్మెల్యేకు విజ్ఞప్తి.....**

"ఎవరు స్థానికులు, ఎవరు బినామీలో తేలాలంటే తమ ఊరికి రావాలని" ఎమ్మెల్యేకు బూడిద బాధితులు విజ్ఞప్తి చేశారు. "ప్రస్తుతం తమరి పేరుతో బూడిద తీస్తున్న వారివి, మావి అలాట్ పేపర్లు ప్రజలు, మీడియా మధ్యలో పెడితే వాస్తవాలు బయటికొస్తాయి. అంతే తప్ప మా ఊరుకు, బూడిదకు ఎలాంటి సంబంధం లేని వారిని దయచేసి తమపైకి ఉసిగొల్పకండి" అంటూ వేడుకున్నారు. తమ సమస్యను పక్కదోవ పట్టించడానికి, తమతో ఎలాంటి సంబంధం లేని పెంచాల తిరుపతి వంటి వ్యక్తుల పేర్లను వాడుతూ దొంగ ధర్నాలు, ప్రెస్ మీట్ లు ఇకనైనా ఆపి, తమ పనిని తాము చేసుకోనివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో చిలుక ప్రసాద్, దువ్వాసి పరమేష్, ఆలేటి గణేష్, చిలుక రాజేశం, జంగపల్లి నర్సయ్య, చిలుక శ్రీనివాస్, ఎండీ ఇన్నూస్ తదితరులు పాల్గొన్నారు.

# చత్తీస్‌ఘడ్‌లో ఎన్‌కౌంటర్

ఆరుగురు మావోయిస్టులు మృతి..?.. కొనసాగుతున్న కాల్పులు
హిడ్మా తల్లిని కలిసిన చత్తీస్‌గఢ్ హోం మంత్రి విజయ్ శర్మ

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** చత్తీస్‌గఢ్ అటవి ప్రాంతంలో మావోయిస్టు లే లక్ష్యంగా విశృత కూబింగ్ జరుగుతుంది. ఒక పక్క భారీగా లొంగుబాట్లు జరుగుతుండగా మరో పక్క ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. తాజా నేషనల్ అటవీ ప్రాంతంలో మంగళవారం భద్రతా బలగాలకు మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎదురు కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందినట్లు తెలిసింది. నేషనల్ అటవి ప్రాంతంలో మావోయిస్టులు ఉన్న రన్న నిఘా వర్గాల సమాచారం మేరకు ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా బలగాలకు నక్సల్ తారసపడటంతో ఇరువురి మధ్య కాల్పులు జరిగాయి. కాల్పుల్లో నలుగురు మృతిచెందగా మరికొంత మంది గాయపడినట్లు తెలుస్తుంది. ఎన్ కౌంటర్ ప్రాంతంలో అగ్ర నాయకులు ఉన్నట్లు తెలిసింది. అయితే ఎన్ కౌంటర్ పై పోలీసు ఉన్నతాధికారులు అధికారికంగా ధృవీకరించలేదు.. హిడ్మా తల్లిన కలిసిన చత్తీస్‌గఢ్ హోం మంత్రి విజయ్ శర్మమావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు పిఎల్ జిఏ ఒకట బెటాలియన్ కమాండర్ మావోయిస్టు అగ్రనేత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిఘా వర్గాల కళ్లుకప్పి తిరుగుతున్న మోస్ట్ వాంటెడ్ నేత మడివి హిడ్మ ఇలాక ( పువ్వర్తి ) గ్రామంలో చత్తీస్‌గఢ్ హోంశాఖ మంత్రి విజయ్ శర్మ పర్యటించారు. ముందుగా పువ్వర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన బేస్ క్యాంపులో ప్రత్యేక హెలికాప్టర్ లో చేరుకున్న ఆయన అక్కడ అధికారుల తో సమావేశం అయిన అనంతరం సమీపంలోని హిడ్మా ఇంటికి చేరుకున్నారు.:అక్కడ హిడ్మా తల్లితో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఆమె యోగ క్షేమాలను తెలుసుకున్న ఆయన ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. గ్రామస్తులతో మాట్లాడి వారి యోగ క్షేమాలు అడిగితెలుసుకున్నారు. అనంతరం హిడ్మా తల్లితో గ్రామస్తులతో కలిసి భోజనం వేసారు. హిడ్మా లొంగిపోవాలని కుటుంబ సభ్యులకు సూచించినట్లు సమాచారం.

**లొంగిపో...బిడ్డ**

మావోయిస్టు అగ్రనేత హిడ్మా పోలీసులకు లొంగిపోవాలని హిడ్మా తల్లి హోం మంత్రి విజయ్ శర్మ సమక్షంలో వేడుకుంది.. ఉద్యమ బాట విడి క్షేమంగా ఇంటికి చేరుకోవాలని కలిసి జీవిద్దామని వేడుకున్నట్లు తెలిసింది.

# భౌ భౌ.. భయం భయం

కనగర్తిలో కుక్కల దాడిలో ఇద్దరికి తీవ్ర గాయాలు
ఆస్పత్రిలో చేరిన క్షతగాత్రులు
సుప్రీం కోర్టు ఆదేశాలను యంత్రాంగం అమలు చేసేనా
భయందోళనలో స్థానికులు

**కోనరావుపేట, ప్రభాతవార్త:** పల్లెల్లో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. పాదచారులు, వాహనదారులపై దాడు లకు పాల్పడుతున్నాయి. వీటి బారినపడి పలువురు గాయాలపాలు అవుతున్నారు. జిల్లాల్లో ఇటీవల వీధి కుక్కల బెడద అధికమైంది. వీధులు, ఉద్యానాలు, రహదారులపై గుంపులుగా సంచరిస్తుండడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ప్రతి వీధిలోపదుల సంఖ్యలో కుక్కలు గుంపులుగా సంచరిస్తూ పాద చారులపై దాడులకు పాల్పడుతున్నా పట్టించుకునే వారేకరువైయ్యారు పంచాయతీ అధికారులు, సిబ్బంది తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మంగళవారం మండలంలోని కనగర్తి గ్రామంలో ఇద్దరి పై వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయ పరిచినాయి. ఈ దాడిలో ద్యావనపల్లి కౌసల్య, లింగంపల్లి దేవయ్యలకు కాళ్లకు తీవ్ర గాయాలు కాగా ప్రభుత్వ అస్పత్రి కి తరలించి, వైద్య సేవలందిస్తున్నారు. మండలం లోని మర్తన్ పేట, ధర్మారం గ్రామాల్లో రాత్రి వేళ వాహదారుల వెంట పడి, కుక్కలు దాడి చేసిన ఘటనలు చాలా ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో కుక్కలను చూసి ద్వి చక్ర వాహనాల పై నుండి కింద పడి గాయపడిన సంఘటనలు సైతం ఉన్నాయి. వీధి కుక్కల బెడదా నివారణకు సుప్రీంకోర్టు శుక్రవారం జారీ చేసిన ఆదేశాలతో అధికార యంత్రాంగం నిర్మాణాత్మక చర్యలు చేపడుతుందన్న ఆశతో బాధిత ప్రాంతాల ప్రజలు ఎదురుచూస్తున్నారు. సుప్రీం కోర్టు ధర్మాసనం ఇచ్చిన ఆదేశాలువిద్యా సంస్థలు, బస్ స్టేషన్లు, క్రీడా సముదాయాలు, ఆసుపత్రులు తదితర జనసంచారం అధికంగా ఉండే బహిరంగ ప్రదేశాల్లో వీధి కుక్కలు సంచరించకుండా చర్యలు చేప ట్టాలి. కుక్కలు సంచరించే సంస్థల ప్రాంగణా లను రెండు వారాల్లో గుర్తించాలి. వాటిలోకి అవి ప్రవేశించకుండా కంచె, ప్రహరీ, గేట్ల నిర్మాణం వంటి పనులు ఎనిమిది వారాల్లో చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది.



# అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం తగదు

మొదటిపేజీ తరువాయి

ఈ సమావేశంలో దిశ కమిటీ చైర్మన్, ఎంపి ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ.. జగిత్యాల జిల్లా అభివృద్ధికి ఎన్నో నిధులు మంజూరు చేయించి పార్టీలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వం నిధులతో తో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏ పార్టీకి చెందిన వారైనా, ఎవరైనా జిల్లా అభివృద్ధికి సలహాలు, సూచనలు ఇవ్వవచ్చని ఎంపి అరవింద్ తెలిపారు. మౌలిక సదుపాయాలు అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎంపీ నిధుల ద్వారా మంజూరైన పనులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని తెలిపారు. కమిటీ సభ్యులు రేషన్ దుకాణాలలో సంచుల పైన ప్రధాని నరేంద్ర ఫోటో పెట్టాలని పేర్కొనగా అరవింద్ వెంట నే కలెక్టర్తో మాట్లాడి ఫోటో ఎందుకు పెట్టడం లేదని పెడితే బాగుంటదని పెట్టాలని పేర్కొన్నారు.. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. జగిత్యాల కు నవోదయ గురుకుల పాఠశాల మంజూరుకు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమౌతుందని రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులు అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధి కొరకై ఎంపి అరవింద్ ను పలుమార్లు కలిసి అనేక అభివృద్ధి పనులకొరకు చర్చించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వాసుపత్రిలో ఆధునిక సౌకర్యాలు కల్పించాలన్న ఉద్దేశంతో ఆసుపత్రులకు అవసరమైన పరికరాలు ఏర్పాటు చేయిస్తున్నామని, అందుకు తగిన విధంగా సిబ్బందిని వైద్యులను నియమించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. రానున్న నాలుగు సంవత్సరాల కాలానికి సరిపడా మందుల ఇండెంట్ తనకు సమర్పించాలని, నిధులు సమకూరుస్తానని వెల్లడించారు. ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు లక్ష్యాన్ని మించి సాధించామని తెలిపారు...

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ..**

దిశ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే, కమిటీ సభ్యులు తెలిపిన కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా మంజూరైన అభివృద్ధి పనులు జిల్లా అధికారులందరూ సమన్వయంతో సకాలంలో పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు...

**దిశ కమిటీ సభ్యులు మాట్లాడుతూ..**

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. విద్య, వైద్యం తదితర రంగాల్లో కేంద్రం అనేక నిధులు వెచ్చించి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. ఈ పథకాలను సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు గ్రామస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులకు ఉందని తెలిపారు. రేషన్ షాపులకు సంబంధించి సంచులపై సీఎం రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఫోటోలు మాత్రమే ఉంటున్నాయని కేంద్ర ప్రభుత్వం 90 శాతం పైన రేషన్ బియ్యానికి డబ్బులు అందజేస్తున్న ప్రధాని నరేంద్ర ఫోటో పెట్టకపోవడం ఏమిటి అని ఫోటో పెట్టాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, రాజా గౌడ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రఘువరన్, జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు పాల్గొన్నారు.

# నిధులు మంజూరు చేయాలని ఎంపీ అరవింద్‌కి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కి జగిత్యాల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అంద జేశారు. జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జాతీయ రహదారి 563 జగిత్యాల గ్రామీణ మండలంలోని అంతర్గాం గ్రామం గుండా వెళుతుంది. ఎస్ ఆర్ ఎస్ పి కాలువ కూడా ఈ రహదారికి సమీపంలోనే ఉంది. సాధారణంగా ఈ రహదారి జిల్లా ప్రధాన కార్యాలయానికి వచ్చే మరియు వెళ్ళే వాహనాలతో చాలా రద్దీగా ఉంటుంది. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి మరియు ఈ రద్దీగా ఉండే రహదారిపై ప్రమాదాలను నివారించడానికి, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి దిగువ నుండి అండర్‌పాస్‌తో ఫ్లైఓవర్ నిర్మించడం కోసం కృషి చేయాలని కోరారు. జాతీయ రహదారి 563 జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట గ్రామం గుండా వెళుతుంది. ఎస్ ఆర్ ఎస్ పి కాలువ కూడా ఈ రహదారికి సమీపంలోనే ఉంది. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి మరియు ఈ రద్దీగా ఉండే రహదారిపై ప్రమాదాలను నివారించడానికి, దిగువ నుండి అండర్‌పాస్‌తో ఫ్లైఓవర్ నిర్మించడం తప్పనిసరి అని కోరారు. జగిత్యాల్ మండలం లోని అనంతారం గ్రామంలో ఎన్హెచ్63 లో ఒక లో లెవల్ వంతెన ఉంది, ఇది ప్రతి వర్షాకాలంలో మునిగిపోతుంది, అందువల్ల రోజుల తరబడి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తుంది, కాబట్టి ఎన్ హెచ్ 63 లోని అనంతారం గ్రామంలో హై లెవల్ వంతెనను చేపట్టాలని అభ్యర్థించబడింది. ఆర్టికల్ 275 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతిపాదనలు పంపబడ్డాయి అని కోరారు. ఎన్హెచ్61 లో జగిత్యాల నుండి నిర్మల్‌కు ట్రాఫిక్ చాలా ఎక్కువగా ఉంది, కానీ జగిత్యాల చల్గల్ నుండి సింగరావుపేట మరియు ఇటిక్యాల వద్ద ఉన్న లో లెవల్ వంతెనల కారణంగా వర్షాకాలంలో ట్రాఫిక్ ఎల్లప్పుడూ అంతరాయం కలిగి స్తుంది. అందువల్ల, పైన పేర్కొన్న (3) గ్రామాల వద్ద హై లెవల్ వంతెనల కోసం నిధులు కేటాయించాలని కోరారు.

# విద్యార్థులకు స్నేహిత2 కార్యక్రమం పై అవగాహన

ఎంఈఓ మధుసూదనచారి

**మానకొండూర్, ప్రభాతవార్త:**

మానకొండూరు మండలం వెల్ది గ్రామ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ల్లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్నేహిత2 కార్యక్రమం పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి మధుసూదన్ చారి పాల్గొని మాట్లాడుతూ.. బాలికల సామాజిక భద్రతపై , చైల్డ్ హెల్ప్ లైన్ వారు అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై , మొబైల్ వాడకంపై జరిగే అనర్థాల గురించి , ఆన్లైన్ మోసాల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే పాఠశాల ఉపాధ్యా యులకు, తల్లిదండ్రులకు లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నంబర్ కు ఫోన్ చేస్తే తక్షణమే అధికారులు స్పందిస్తారని తెలిపారు. విద్యార్థి దశలో కష్టపడి చదువుకుంటే భవిష్యత్తులో చాలా గొప్పగా ఉండవచ్చన్నారు. విద్యార్థులు డ్రగ్స్, గంజాయి పట్ల అవగాహన కలిగి ఉండాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. చెడు వ్యసనాలకు లోనైతే జీవితం అంధకారంగా ఉంటుందన్నారు. విద్యార్థుల పట్ల ఎవరైనా తప్పుగా ప్రవర్తిస్తే వెంటనే ఉపాధ్యాయులకు లేదా తల్లిదండ్రులు తెలియజే యాలన్నారు. విద్యార్థులు పౌష్టిక ఆహారాన్ని తీసుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రతి ఇంటిలో వివిధ రంగాల కూరగాయల మొక్క లను పెంచుకునే విధంగా తమ తల్లిదండ్రులకు విద్యార్థులు అవగాహన కల్పించాలని తెలిపారు. సెల్ ఫోన్ లకు గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఆధార్, ఓటిపి నంబర్, బ్యాంక్ అకౌంట్ వివరాలను ఫోన్ ద్వారా అడుగుతే చెప్పవద్దని తన తల్లిదండ్రులకు, చుట్టుపక్కల వారికి విద్యార్థులు







అవగాహన కల్పించాలని తెలిపా రు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఒంట రిగా ఎటు పంపవద్దని, సెల్ ఫోన్లు ఇవ్వవద్దని, పిల్లల పట్ల జాగ్రత్తగా వహించాలని సూచించారు. బాల్యవివాహాలు చట్టరీత్య నేరమని, ఎవరైనా ప్రోత్స హిస్తే వారి ప్రక్కన చర్యలు వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రా పెల్లి శ్రీనివాస్, ఎంపీ ఓ సతీష్ రావు, మండల వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ వెంకటేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి గడ్డం వెంకటరమణ, ఏ ఈ ఓ రవీందర్, కనక లక్ష్మీ ృ, పోలీస్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్ ఆర్ పద్మ, పద్మ, సీఏలు అరుణ, వనిత, ఆశలు ఏ .భాగ్య, భాగ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# టెర్రరిజంతో మానవ మనుగడకు పెనుప్రమాదం

పెద్దపల్లి సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్

ఉగ్రవాదంపై ప్రభుత్వం ఉక్కుపాదాన్ని మోపాలి

పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అద్యక్షుడు గుడ్ల శ్రీనివాస్

పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** టెర్రరిజంతో మానవ మనుగడకు పెనుప్రమాదం పొంచి ఉందని పెద్దపల్లి సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్ అన్నారు. ఉగ్రవాదం యే రూపంలో ఉన్నా కూకటివేళ్ళతో పెకిలించాల్సి న అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఢిల్లీలో టెర్రరిస్టులు జరిపిన కారుబాంబు దాడిలో మరణించిన భారతీయులకు ప్రెస్ క్లబ్ ఆద్వర్యంలో కొవ్వొత్తులతో నివాళి కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెద్దపల్లి డిసిపి పుల్ల కరుణాకర్, ఎసిపి గజ్జి కృష్ణ ఆధ్వర్యంలో బస్టాండ్ రైల్వే స్టేషన్ ప్రతి ఉన్న ప్రాంతాలలో క్షుణ్ణంగా పరిశీలించామని పేర్కొన్నారు. అదేవిధంగా ఉగ్రవాదుల దాడుల్లో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, మానవ మనుగడకు టెర్రరిజం పెనుప్రమాదమని పేర్కొన్నారు. జాతియావత్తు ఇలాంటి ఘటనలను ఖండిస్తోందని, పోలీసు శాఖ ఎప్పటికప్పుడు అసాంఘీక శక్తులపై కన్నేసి



ఉంచుతోందని తెలిపారు. అనంతరం ప్రెస్ క్లబ్ అద్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, పాకిస్తాన్ ప్రేరేపిత టెర్రరిస్టులు జరిపిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదంపై ఉక్కుపాదాన్ని మోపాలని, కేంద్రప్రభుత్వం టెర్రరిస్టులకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. దేశంలో ఉన్న అంతర్గత ఉగ్రవాదుల ఏరివేతను వేగవంతం చేయాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. భవిశ్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు. అంతకుముందు అమరవీరుల స్థూపం నుండి శాంతిర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శీ కొల్లూరి గోపాల్, ఉపాధ్యక్షుడు బెజ్జంకి నరేష్, కోశాధికారి ఆరెల్లి మల్లేష్, ముద్దసాని సమ్మయ్య, ప్రసాద్, శిలారపు కిషన్, తిరుపతి యాదవ్, లైశెట్టి రాజు, కళ్యాన్, తిరుపతి, శ్రీనివాస్, మల్లేష్, రేవెళ్ళి తిరుపతి, గుర్రం వంశీ, షకీల్, అంజి, ప్రవీణ్ రెడ్డి, వెంకటేష్, జంగ సంపత్, రాజేందర్, అవునూరి సంపత్, మారుపాక అంజి పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల బూతు సర్వేలో పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్మన్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ ఎన్నికల భాగంగా మంగళవారం పోలింగ్ బూత్ సర్వే కార్యక్రమంలో హాజరైన జగిత్యాల మాజీ మున్సి పల్ చైర్పర్స న్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# లిఫ్ట్ బావిలో పడి మృతి చెందిన కూలీ

బీర్ పూర్ ప్రభాత వార్త

.జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం చిన్నకోల్వాయి గ్రామంలోని గ్రామ శివారులో గల కోల్వాయి ఆరేపల్లి లిఫ్ట్ లో ప్రమాదవశాత్తు పడి పనిచేస్తున్న కూలీ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు మానికల రామకృష్ణ ప్రకాశం జిల్లా బిట్రగుంట గ్రామానికి చెందిన మరికొందరితో కలిసి చిన్న కోల్వాయ్ లిఫ్ట లో ఇసుక పూడిక తీయడానికి గత 15 రోజుల క్రితం వచ్చినరు. 10 వ తేదీ రోజున రాత్రి మృతుడు లిఫ్ట బావిలో ప్రమాదవశాత్తు చనిపోయినాడు అని లిఫ్ట్ ఏ.ఈ కాపీరఫ్ అనిల్ దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్.ఐ రాజు తెలిపారు.

# వివాదాస్పద భూమినీ సర్వే చేసిన అధికారులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్‌లో గల 138 సర్వే నెంబర్లోనీ వివాదాస్పద 20 గుంటల భూమిని మంగళవారం రెవెన్యూ , మునిసిపల్ శాఖ అధికారులు ఎంజాయ్ మెంట్ సర్వే చేశారు. పెట్రోల్ బంకు, షాపింగ్ కాంప్లెక్స్ , బార్ అండ్ రెస్టారెంట్లలో అధికారులు కొలతలు తీసుకున్నారు. కొలతలు పూర్తిస్థాయిలో మొత్తం పూర్తి కాకపోవడంతో బుధవారం మరోసారి ఎంజాయ్మెంట్ సర్వే చేస్తామని పేర్కొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో జరిమాన

ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి



**కొనరావుపేట ప్రభాతవార్త** కొనరావుపేట మండలంలో పోలీసుల ఆధ్వర్యంలో జరిగిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన 8 మందినీ , రెండవ తరగతి జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ 14,000వేల జరిమానా విధించినారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపినట్లు అయితే కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడి మళ్లీ మద్యం సేవిస్తే వారిని జైలుకు పంపడం జరుగుతుందని మద్యం సేవించి వాహనాలు నడపవద్దని అన్నారు

# ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నారాయణ

రుద్రంగి ప్రభాత వార్త:

సుప్రీమ్ కోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై జరిగిన దాడికి నిరసనగా ఈ నెల 17వ తేదీన ఢిల్లీ నిర్వహించే భారీ నిరసన కార్యక్రమానికిమండలం నుండి దళిత మేధావులు భారీగా తరలిరావాలని రుద్రంగి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నారాయణ అన్నారు. మంగళవారం రుద్రంగి మండ కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ విహెచ్పీ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నారాయణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడిని ప్రభుత్వం సుమోటుగా తీసుకోవాలన్నారు. దేశంలో దళితులపై జరుగుతున్న దాడులను కట్టడి చేయాలనిఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదిన ఢిల్లీలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. నిరసన కార్యక్రమానికి మండలం నుండి కులాలకు అతీతంగా మండల ప్రజలు భారీగా తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దయ్యాల నరేష్, కాదాసు అరుణ్, తర్రె గణేష్, నర్స య్య, జాన్, గంగారాం, కార్తీక్, రాహుల్, నందు, నందివర్ధన్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ఢిల్లీ బాంబు పేలుళ్ల మృతులకు శ్రద్ధాంజలి ఘటించిన జువ్వాడి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం దేశద్రోహులు జరిపిన కారు బాంబు పేలళ్ళ లో మృతి చెందిన వారికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన విలే కరులతో ఫోన్లో మాట్లాడుతూ నిన్న దేశ రాజధాని ఢిల్లీలోని చాందిని చౌక్ ప్రాంతంలో జరిగిన పేలుళ్లలో పలువురు మృతి చెందడం తనకు దిగ్భ్రాంతి కలిగించిందని, ఈ దుర్మార్గానికి పాల్పడిన దేశద్రోహులను కఠినంగా శిక్షించాలని అన్నారు.

# హక్కులు సాధించుకుని యాదవుల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టుకుంటాం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



యాదవులకు న్యాయంగా దక్కాల్సి న హక్కులు సాధించుకుని యాదవుల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టుకుందామని యాదవ సంఘం జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు.. కోరుట్ల మండలం సర్వరాజ్ పల్లి గ్రామ యాదవ సంఘ సభ్యుల సమావేశాన్ని యాదవ సంఘ భవనలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ముఖ్య కార్యవర్గ సభ్యులు, అరికంటి సాగర్ యాదవ్ , కల్లూరి దేవయ్య యాదవ్ , అలిశెట్టి భుచ్చి రాములు యాదవ్ , భూపతి గంగాధర్ యాదవ్, పోడేళ్ల రాజ మల్లయ్య యాదవ్ లతో కలిసి సభ్యత్వ నమోదుతో సంఘ బలోపేతం, సమస్యల పరిష్కారం, న్యాయంగా యాదవులకు దక్కాల్సి న హక్కుల సాధన తదితర విషయాలు చర్చించారు. అనంతరం సర్వరాజ్ పల్లె గ్రామ యాదవ సంఘ సభ్యులు మొత్తం 36 మంది సభ్యత్వం తీసుకోగ వారికి జిల్లా ఇంచార్జిలతో కలిసి సభ్యత్వ రసీదులందించారు. అనంతరం జిల్లా కార్యవర్గ సభ్యుడిగా బీనవేణి మల్లేష్ యాదవ్ ని నియమించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యాదవ సంఘ పెద్ద మనుషులు బైరి రాజు, జీల కనకయ్య, నక్క రమేష్, సంఘ రవి, తాలూక రాజేశం నక్క శ్రీను, సంఘ గంగ మల్లయ్య, బైరి వెంకటి, రాజన్న, మహేష్ సంఘ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ

-- లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభం

-- ఎంపీడీవో బాబు



**కమలాపూర్, ప్రభాత వార్త:** హన్మకొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కమలాపూర్ మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీకి సంబంధించి ఎల్ 2 లిస్ట్ లోని వారి నుండి లబ్ధిదారులను ఎంపిక చేయడం ప్రారంభమైంది. ఈ ప్రక్రియను ఎంపిడివో బాబు పర్యవేక్షణలో అధికారులు నిర్వహిస్తున్నారు. ఎల్ 2 లిస్ట్ లోని వారి స్థితిగతులను పరిశీలించి, అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అందజేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఎంపిడివో బాబు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని తెలిపారు. అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అందజేయడం ద్వారా వారి జీవన స్థితిని మెరుగుపరచడమే లక్ష్యంగా పేర్కొన్నారు. అధికారులు కూడా సదరు లబ్ధిదారుల వివరాలను సేకరించి, వారి స్థితిగతులను పరిశీలించి, నివేదిక తయారు చేస్తున్నారని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ ద్వారా లబ్ధిదారులు సొంత గృహాలకు ముక్తి పొంది, తమ జీవితాలను మెరుగుపరుచుకోవాలని ఆకాంక్షించారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



సైబర్ నేరగాళ్లు చేపడుతున్న ఆన్లైన్ మోసాల పట్ల ప్రతిఒక్కరు అప్రమతంగా ఉండాలని కోరుట్ల ఎస్ఐ రామ్ చంద్రం అన్నారు. మండలం లోని అయిలాపూర్ గ్రామంలో ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం మేడిపల్లి వారి ఆధ్వర్యంలో లీడ్ బ్యాంకు సైబర్ నేరాలు ఆర్థిక మోసాలపై అవగాహన సదస్సును మంగళవారం గ్రామ పంచాయితీ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల విషయంలో మన అప్రమత్తతే కీలకమన్నారు. తక్కువ కాలంలో ఎక్కువ మొత్తంలో డబ్బులు సంపాదించాలనే దురుద్దేశ్యంతో కొందరు సైబర్ నేరగాళ్ళు, హ్యాకర్లు ఇలాంటి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు. క్రెడిట్ కార్డులు ఇప్పిస్తామంటూ, బ్యాంక్ సమాచారానికై ఓటీపీ చెప్పాలంటూ మోసాలకు తెగబడుతున్నారన్నారు. గుర్తుతెలియని వ్యక్తుల నుండి వచ్చిన ఫోన్ కాల్స్, మెసేజ్ లకు స్పందించవద్దన్నారు. సోషల్ మీడియాలో ప్రొఫైల్ ఫోటోలు పెట్టుకోవద్దని, మనం పెట్టిన ప్రొఫైల్ ఫోటోలను కేటుగాళ్ళు మార్ఫింగ్ చేసి బ్లాక్ మేల్ చేసే ప్రమాదం ఉందన్నారు. తమ పిల్లలను అరెస్ట్ చేశామని ఫేక్ కాల్స్ చేసి భయభ్రాంతులకు గురి చేసి డబ్బులు గుంజాలనే ప్రయత్నాలు చేస్తారన్నారు. ఇలాంటి సైబర్ నేరాలు బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సైబర్ క్రైమ్ బారిన పడినట్లు ఎలాంటి సందేహం వచ్చినా వెంటనే 1930కు కాల్ చేయాలన్నారు. దీంతో సంబంధిత పోలీసులు 24గంటల్లోనే చర్యలు చేపడుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రామకృష్ణ, మాజీ సర్పంచ్ పిడిగు రాధ సందయ్య, నాయకులు కొంతం రాజం, నగునూరి గంగాధర్ గౌడ్, టిజిబి బ్యాంక్ మేనేజర్ శ్రవణ్, పొలాస ప్రొఫెసర్లు వోడ్నాల రత్నాకర్, అర్చన, ఐకేపి ఏపీఎం సమతా, గ్రామ కార్యదర్శి పాతర్ల నవీన్, నిర్వాహకులు బి.నాగేంద్రప్రసాద్, కె.నవీన్, పొలాస అగ్రికల్చర్ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికై మార్గదర్శనం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



మండలంలోని ఐలాపూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పొలాస కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని కొనసాగిస్తూ కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల విద్యార్థులు మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు, నైపుణ్య అభివృద్ధి, స్వయం ఉపాధి, విదేశీ అవకాశాల వంటి వాటిపై అంశాలతో పాటు అగ్రికల్చర్ బీఎస్సీ కోర్స్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరసింహామూర్తి, ఉపాధ్యాయులు, ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారులు డాక్టర్లు వి. రత్నాకర్, అర్చన తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు, మహిళలకు అవగాహన సదస్సు

**భీమారం, ప్రభాతవార్త :**

భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు, మహిళల భద్రత, సామాజిక అంశాలపై అవగాహన కల్పించేందుకు ఖీభరోసాఖీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. జగిత్యాల జిల్లాకు చెందిన భరోసా కేంద్రం సిబ్బంది మాట్లాడుతూ బాలికలపై, మహిళలపై జరుగుతున్న అత్యాచారాల నివారణపై లోతుగా వివరించారు. పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మధ్య తేడాలను సులభంగా వివరించారు. సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న నేరాలు, ముఖ్యంగా సైబర్ క్రైమ్ ఉచ్చుల గురించి అప్రమత్తం చేశారు. బాలికల భద్రత కోసం ఉద్దేశించిన పోక్సో చట్టం, దాని ప్రాముఖ్యత గురించి వివరించారు. సామాజిక అంశాలపై కూడా విద్యార్థులకు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేడిపల్లి మండల ఎస్సై ఎం. శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ "పిల్లలందరూ తప్పనిసరిగా క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్య మాత్రమే వారిని ఉన్నత శిఖరాలకు చేరుస్తుందన్నారు. ఉన్నత చదువులు చదివి, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలి," అని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో భరోసా సెంటర్ నిర్వాహకులు ప్రతిభ, అనూష, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ధ్యావనపెల్లి సరోజ, మాజీ ఉపసర్పంచ్ రాజు, చెక్కపెల్లి రఘు, గ్రామ యువకులు, పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.





# కోరుట్ల వార్త

# శ్రీ ఆంజనేయ ఆలయ హుండీ లెక్కింపు

**కోరుట్ల, ప్రభాతవార్త :**



పట్టణంలోని బస్టాండ్ రోడ్డులో గల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ హుండీ లెక్కింపు దేవాదాయ శాఖ డివిజన్ ఇన్స్పెక్టర్ ఎం. రాజమురళి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ లెక్కింపులో ఆలయానికి రూ. 71వేల 241 ఆదాయంగా సమకూరింది. ఈ కార్యక్రమంలో ఈవో విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పెడిపల్లి నర్సయ్య, అర్చకులు శ్రీకాంత్, భక్తులు గుంటుక జ్ఞానేశ్వర్, రాజయ్య, హరీష్, గంగాధర్, రాములు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యూనియన్ బ్యాంక్ ఫౌండేషన్ డే

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 107వ వ్యవస్థాపక దినోత్సవాన్ని మేడిపల్లి మండల కేంద్రంలోని బ్యాంకులో ఖాతాదారుల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. యూనియన్ బ్యాంక్ సాంకేతికత ఆధారిత, కస్టమర్ఆధారిత దృష్టి అత్యంత ప్రాధాన్యత గల బ్యాంకులలో ఒకటిగా దాని స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ ప్రసాద్, సబ్ మేనేజర్ శ్రీకాంత్, ఆర్డిఓ అంకుష్, రాజశేఖర్, పవన్, రూప, యాదగిరి, జావేద్, సత్యనారాయణ, ఖాతాదారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి భవ్య మందిరాన్ని అదే ప్రదేశంలో నిర్మించాలి

### బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి డిమాండ్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ఎన్టీపీసీ సోలార్ ప్లాంట్ ప్రక్కన వాటర్ స్టోరేజ్ కోసం చిన్న చెరువును నిర్మించే పనుల సమయంలో పురాతన అమ్మవారి విగ్రహం బయటపడిన విషయం అందరికీ తెలిసిందేనని, అయితే హిందూ మనోభావాలు, విశ్వాసాలను గౌరవించి అమ్మవారి భవ్య మందిరాన్ని అదే ప్రదేశంలో నిర్మించాలని బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి, హిందూ వాహిని కార్యకర్తలు డిమాండ్ చేశారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఎన్టీపీసీ యాజమాన్యం, సంబంధిత కాంట్రాక్టర్ హిందూ మనోభావాలను పక్కన పెట్టి, చట్ట విరుద్ధంగా కలెక్టర్, రెవెన్యూ, పోలీస్ అధికారులకు తెలియజేయకుండానే అక్రమంగా విగ్రహాన్ని తరలించడం జరిగిందన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ఎన్టీపీసీ యాజమాన్యం ప్రారంభ దశలో అనేక గ్రామాల నివాస ప్రాంతాల భూములను కంపెనీ అవసరాల నిమిత్తం ఎన్టీపీసీకి అందజేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో ఫలితంగా ఎన్నో ఆలయాలు, చెరువులు,



పుణ్యస్థలాలు కాలగర్భంలో కలిసిపోయాయని, అనేక గ్రామాలు తమ ఉనికిని కోల్పోవడం జరిగిందన్నారు. అమ్మవారి విగ్రహం వెలిసిన చోట తక్షణమే అమ్మవారి ఆలయం నిర్మించాలని ఎన్టీపీసీ యాజమాన్యంను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్, హిందూ సంఘాల నాయకులు గాండ్ల ధర్మపురి, ఇస్సంపల్లి వెంకన్న, బండ సమ్మన్న, తన్నీరు రాకేష్, కాంతాల సంతోష్ రెడ్డి, అవాడ శ్రీకాంత్, ఈదునూరి వెంకటేష్, మేకల సదానందం, కొండపర్తి సంజీవ్ కుమార్, ఈదుమూరి చిరంజీవి, ఆరెందుల రవీందర్, పల్లె వంశీ, హనుమాండ్ల వెంకటేష్, సాహు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

---

## ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం వేడుకలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



మండల కేంద్రం లోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల మానకొండూర్ బాయ్స్ 1లో మంగళవారం జాతీయ విద్య దినోత్సవ వేడుకలు ప్రిన్సిపాల్ పిడిశెట్టి సంపత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గంగాధర్ ఎంపీడీఓ మల్హోత్రా లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఐఈఓ గంగాధర్ మాట్లాడుతూ భారత దేశ తొలి విద్య శాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చాల కాలం పని చేసారు దేశంలో విద్యాభివృద్ధికి ఆయన అనేక కార్యక్రమాలు చేపట్టారు. అబుల్ కలాం జయంతిని పురస్కరించుకొని మన దేశంలో ఏటా నవంబర్ 11 న జాతీయ విద్య దినోత్సవం గా నిర్వహిస్తారని నాణ్యమైన విద్య అందరికి అందుబాటులో ఉండేలా చూడటం మన బాధ్యత అని అన్నారు. అలాగే మాట్లాడుతూ మల్హోత్రా ఎంపీడీఓ మాట్లాడుతూ దేశ భవిష్యత్తును రూపొందించడంలో, ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో విద్య ముఖ్య భూమిక పోషిస్తుంది నైపుణ్యంతో కూడిన చదువుల ద్వారానే మానవాభివృద్ధి తద్వారా దేశాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అకట్టుకున్నాయి. అనంతరం బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల, పాఠశాల సమన్వయకర్తలు శ్రీనివాస్, ఎ.రత్నాకర్, విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

---

## రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఉద్యమకారులు

ఓదెల, ప్రభాతవార్త:



హైదరాబాదులో కవి రచయిత సీనియర్ ఉద్యమకారుడు తెలంగాణ గీతాన్ని రచించిన కవి రచయిత అందెశ్రీ అకాల మరణం పట్ల ఓదెల మండలం కొలనూరు రైల్వే గేట్ వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గుండెటి ఐలయ్య యాదవ్ సంతాపం తెలియజేశారు తెలంగాణ ప్రజలు కవులు కళాకారులు ఉద్యమకారులు అందరు అందెశ్రీ కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేసి మనోధైర్యం కల్పించి సీఎం రేవంత్ రెడ్డి పాడెమోసి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి తెలంగాణ సమాజం కోసం పనిచేసిన వారికి వారి సేవలు వెల కట్టలేనివి అందుకే ఉద్యమకారులను గుర్తించడానికి ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారుల అంశాన్ని చేర్చడం జరిగింది గతంలో ఏ ఉద్యమకారుడు చనిపోయిన ఏ సీఎం పట్టించుకున్న పాపాన పోలేదు ముఖ్యమంత్రి ఈరోజు ఆ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది ఇలాంటి ఉద్యమకారుల పోరాటాల వల్లనే తెలంగాణ తల్లి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇవ్వడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి కందులసదాశివ్, ఉద్యమకారులు కుంచం మల్లయ్య కర్ర లక్ష్మారెడ్డి,వల్లపు కొమురయ్య బొమ్మ కంటిరవి,దేవుడి రాజిరెడ్డి,బండారి చంద్రయ్య,కనుకుంట్ల కనకయ్య, కలవని మహేష్ , మేరాంకంకరయ్య, కర్కమోహన్ రెడ్డి, సదాకర్ రెడ్డి, గాజుల శివ శంకర్ , తుంగాని అశోక్, తదితరులు పాల్గొన్నారు

---

## విశ్వభారతి విద్యాసంస్థల్లో బాలల దినోత్సవం

గోదావరిఖని ,ప్రభాతవార్త:




బాలల దినోత్సవం సందర్భంగా విశ్వభారతి నవోదయ, సెయింట్ జోసెఫ్ పాఠశాలల్లో వేడుకలు సోమవారం ప్రారంభమయ్యాయి. నవోదయ పాఠశాల ఆవరణలో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్, హెడ్మాస్టర్లు నోయల్ జోసెఫ్, తిరుపతి గౌడ్, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరయ్యారు. జ్యోతిప్రజ్వలనతో ఆరంభమైన వేడుకల తొలి రోజు డ్రాయింగ్, క్రాఫ్ట్, స్టోరీ టెల్లింగ్, క్లే మోల్డింగ్, స్పీడ్ రీడింగ్ వంటి పోటీలు నిర్వహించారు.నాలుగు రోజులపాటు ఈ వేడుకలు కొనసాగనున్నాయని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీయడమే లక్ష్యమని చైర్మన్ యాదగిరి గౌడ్ పేర్కొన్నారు. దాదాపు 20 విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నామని, విద్యతో పాటు అన్ని రంగాల్లో ముందుండేలా విద్యార్థులను తీర్చిదిద్దడమే తమ ధ్యేయమని చెప్పారు. రేపు సెయింట్ జోసెఫ్, 13,14 తేదీల్లో విశ్వభారతి పాఠశాలల్లో వేడుకలు జరగనున్నాయి.

---

## అందెశ్రీ కి చిత్రలేఖనంతో ఘన నివాళి

**జూలపల్లి,ప్రభాత వార్త:** ప్రముఖ కవి,రచయిత జయ జయహే తెలంగాణ తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ కన్నుమూసిన సందర్భంగా జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు,కవి,రచయిత గుండు రమణయ్య చిత్రలేఖనంతో సహజ కవి అందెశ్రీ కి ఘనంగా నివాళుల ర్పించారు. చిత్రంలో అందెశ్రీ కి నివాళిగా తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా కన్నీరు పెడుతున్నట్లు రెండు చేతులతో పుష్పాలను చల్లుతున్నట్లు, కవి మర





ణించినా అతని పాట ప్రజల హృదయాలలో దీపమై వెలుగుతు న్నట్లుగా చిత్రించారు. అలాగే ఇదే రోజు రాత్రి ఏడు గంటలకు ఢిల్లీ రాజధాని ఎర్రకోట దగ్గర కారు బాంబు పేలుడు దృశ్యాలని భారతదేశ పటం,శాంతి పావురం, మరణించిన వారికి అశ్రు నివాళులు అర్పిస్తున్నట్లుగా చిత్రలేఖనంతో నివాళులు అర్పించారు.

---

## జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించిన కలెక్టర్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



జాతీయ స్థాయి కళా ఉత్సవ్ పోటీలకు ఎంపికైన తిమ్మాపూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థులు మెండె రమాదేవి, చింత ఐశ్వర్య, గొల్ల వైష్ణవి పదవతరగతి, బిడుదుల లాస్య తొమ్మిదవ తరగతి, మంగళవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కలెక్టర్ కార్యా లయంలో అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీరు చేసిన కృషి, ప్రతిభ దేశం గర్వపడేలా ఉండన్నారు. ప్రతేక అధికారి పడాలా కిరణ్ జ్యోతి, ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు.

## జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థులు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



జాతీయస్థాయి కళాఉత్సవ్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థులను జిల్లా పాలనాధికారి అభినందించినట్లు స్కూల్ యాజమాన్యం ఒక ప్రకటనలో మంగళవారం పేర్కొంది..ఈ నెల 6,7వ తేదీలలో రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని టి.జి.ఐ.ఆర్.డి. (తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ) రాజేంద్రనగర్ లో జరిగిన రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీలలో పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాల 9వ తరగతికి చెందిన యన్. ప్రమద్యశ్రీ,యస్. సాన్విక , కె.వికాస్, కె.వైష్ణవి లు రాష్ట్రస్థాయి గాత్ర సంగీత పోటీల బృంద విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి పొంది, జాతీయస్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. సమగ్ర శిక్ష జాయింట్ డైరెక్టర్ రాజీవ్ , ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ శ్రీనాథ్ చేతులమీదుగా మెమొంటో, సర్టిఫికేట్స్ తో పాటు 5000/ రూపాయల నగదు బహుమతిని అందుకున్నారు.జిల్లాపాలనాధికారి పమేలా సత్పతి కలెక్టర్ కార్యాలయంలో జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులను,సంగీత ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించినట్లు తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ రామచంద్రంకు ఘనంగా సన్మానం

శంకరపట్నం, ప్రభాతవార్త:



సామాన్య బదిలీల్లో భాగంగా కేశవపట్నం పోలీస్ స్టేషన్ నుండి గన్నేరువరం బదిలీపై వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ సముద్రాల రామచంద్రంకు మంగళవారం ఎస్ఐ కట్కూరి శేఖర్ రెడ్డి ఘనంగా శాలువాలతో పూల మాలలతో సన్మానం చేసి, వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్సై శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. సముద్రాల రామచంద్రం గత మూడు సంవత్సరాల కాలంలో స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో మంచి సేవలను ప్రజలకు అందించాడని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు బదిలీలు తప్పవని సాధారణ బదిలీల్లో భాగంగా గన్నేరువరం పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## మెట్‌పల్లి వార్త

# లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

ఐఎంఏ అధ్యక్షులు డా.గంగాసాగర్





**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** సేవ చేయడంలో లయన్స్ క్లబ్ ముందుంటుందని ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గంగాసాగర్ పేర్కొన్నారు. మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష క్యాంప్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఇట్టి క్యాంపును మెట్ పల్లి పట్టణంలో పేద, మధ్యతరగతి ప్రజలు కోసం లయన్స్ క్లబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలంటే ఒక్కొక్కరికి రూ. పదివేలు ఖర్చు అవుతుందన్నారు. ఇలాంటి పరీక్షలు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా నిర్వహించామన్నారు. అనంతరం దశావతారకం ఆసుపత్రి వైద్యులు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు జరిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాసరావు, కోశాధికారి వేములవాడ చంద్రశేఖర్, ఇల్లెందుల శ్రీనివాస్, పోలీస్ శ్రీనివాస్, పోహార్ తుకారం, బొమ్మెల శివ, దొంతుల ఆంజనేయులు, సివిల్ హాస్పిటల్ వైద్యులు సాజిద్ అహ్మద్, అమరేశ్వర్, ప్రైవేట్ హాస్పిటల్ వైద్యులు ఆనంద్ బాబు, గడ్డం రమేష్ రెడ్డి, జాకబ్ కిరణ్, క్లబ్ సభ్యులు భాష నర్సింగారావు, గంగుల పండిత్, ముధం ప్రసాద్ గౌడ్, జోగా జగదీశ్వర్, వెంకటేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ ఎంపీకి బిజెపి నేతల స్వాగతం

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :



నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ జగిత్యాల జిల్లాలో పర్యటనలో భాగంగా మంగళవారం మెట్పల్లి పట్టణం లోనీ అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద బిజెపి నేతలు స్వాగతం పలికారు. ఎంపి అరవింద్ ను బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు చిట్నేని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు.ఈ కార్య క్రమంలో జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, పట్టణాధ్యక్షులు బొడ్ల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాసన్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి, ధోనికెళ్ళ నవీన్, బద్దం గంగాధర్ రెడ్డి, గుంటుక సదాశివం, సుంకేట విజయ్, ఇల్లెందుల శ్రీనివాస్, పీసు రాజేందర్ రెడ్డి, తుకారాం గౌడ్, తోకల సత్యనారాయణ, ముత్తయ్య రెడ్డి, భోగదత్తు, గుంటుక హనుమాన్లు, కలాలి రాజిరెడ్డి, శ్రీనివాస్, శ్రీకాంత్, అంబల జగన్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలలో దాన్యం విక్రయించాలి: మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో దాన్యం విక్రయించి రైతులు మద్దతు ధర పొందుకోవాలని ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్రపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, తాహసిల్దార్ వరప్రసాద్, ఏపీఎం శంకర్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూడాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, భూమారెడ్డి సుదర్శన్, రమేష్, నల్ల వెంకట్, సిసి పురుషోత్తం, సి ఏ నరేష్, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

మల్లాపూర్, ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలం రాఘవపేట్ గ్రామంలో పలువురు ఇందిరమ్మ లబ్ధిదారులకు మంగళవారం రోజున చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి,ఏ ఎం సీ చైర్మన్ పుష్పలత నర్సయ్య లు పంపిణీ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల బిల్లులను చిట్యాల స్రవంతి, వల్లపు నాగమణి, చంవరత్ ప్రశాంత్ ముగ్గురికి లక్ష చొప్పున అందజేయడం జరిగింది. రైతు బీమా చెక్కును బొల్లె లక్ష్మి చనిపోయిన వారి భర్తకు ఎర్రన్నకు ఐదు లక్షల రూపాయల చెక్కు ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నల్ల రాజన్న మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి, సోషల్ మీడియా సభ్యుడు నత్తిరామ్ జిల్లా కిషన్ సేల్స్ ఉపాధ్యక్షులు గాజుల గంగాదరు, తోట లక్ష్మారెడ్డి డాక్టర్ శివప్రసాద్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, మదం గంగాధర్, ఎలేటి రాజన్న, దాసరి లింగన్న, కొంచెం రాములు కాంగ్రెస్ నాయకులు గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

# తండ్రిని చంపిన తనయుడు అరెస్ట్

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :

మెట్ పల్లి పట్టణంలోని దుబ్బవాడకు చెందిన ఎల్ల గంగా నరసయ్య ను తన కుమారుడు ఎల్లా అన్వేష్ దారుణంగా హత్య చేసిన ఘటనలో మంగళవారం పోలీసులు నిందితుడు అన్వేష్ ను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. ఎస్సై కిరణ్ కుమార్ వివరాల మేరకు నిందితుడు అన్వేష్ గత ఐదు సంవత్సరాలుగా నిరుద్యోగిగా ఇంటి వద్దనే ఉంటున్నాడు. అన్వేష్ తన తండ్రిని పెళ్లి చేయాలని ఒత్తిడి చేయడంతో ఏదైనా పని చేస్తేనే పెళ్లి చేస్తానని తండ్రి అనడంతో కక్ష పెంచుకొని తెల్లవారుజాము న కర్రతో విచక్షణరహితంగా దాడి చేసి హతమార్చాడు. ఇంట్లోనే రక్తం మరకలను శుభ్రం చేసి ఆధారాలను మాయం చేసే ప్రయత్నం చేశాడు. మృతుడు గంగ నరసయ్య కుమార్తె హారిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు మంగళవారం నిందితుడు అన్వేష్ ను అరెస్ట్ చేశారు. హత్యకు ఉపయోగించిన కర్ర, సెల్ ఫోన్, ధరించిన దుస్తులను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# తెలంగాణ సాహితి దిగ్గజం డాక్టర్ అందే శ్రీ కి ఘన నివాళులు

మల్లాపూర్,ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామంలో ప్రజాకవి అందెశ్రీ మరణం పట్ల సంతాపం తెలియజేస్తూ వారి చిత్రపటానికి మంగళవారం ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తన పాటలతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలోదిన ప్రజాకవి అందెశ్రీ మరణం తీరం లోటు అని పశువుల కాపరి నుండి పాటల రచయితగా ప్రజావాగ్గేయ కారుడుగా అక్షరాలు రాని దశ నుండి ఒక రాష్ట్రానికి రాష్ట్ర గీతం అందించే దశకు ఎదిగిన ఆయన బడిలో చదువుకున్న పాటలు జీవితం నేర్పిన గుణపాటాలతో అణగారిన సమాజానికి దిక్సూచి అయ్యారని సాహితీ విలువలను రచనలు పాటల ద్వారా సమాజ ఉన్నతికి చేసిన సేవలు మరువ లేనివని భౌతికంగా వారు దూరమైనప్పటికీ వారి స్ఫూర్తి నిరంతరం తెలంగాణలో ప్రతిబింబిస్తూనే ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బహుజనుల ఐక్యవేదిక అధ్యక్షులు బొల్లపెల్లి శ్రీనివాస్ ,అంజరాజ్ విష్ణువర్ధన్, రాజ్, సాయికుమార్, మల్లేష్, ఆడెపు రాజు, జనార్దన్, రాజేశం, సుదర్శన్,నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# అందేశ్రీ మరణం తీరని లోటు

బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి



**మెట్‌పల్లి కల్చరల్, ప్రభాత వార్త:** సహజ కవి అందె శ్రీ మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటు అని బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం మెట్ పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నివాళి కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన చేసిన సాహితి చైతన్యం వెలకట్ట లేనిదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ గీతా రచయిత అయిన అందేశ్రీ రచనలు, కవిత్వం ప్రజల గుండెల్లో చిరస్థాయిలో నిలిచిపోతాయని అన్నారు. ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శనీయం అన్నారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, ట్రెజరర్ పడిగేలా శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి గజేల్లి రాందాస్ మరియు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రణవ్ బాబు చొరవతో అంధుడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన ఎత్తిపతి బిక్షపతి అనే వ్యక్తి పదవ తరగతి చదువుతున్న సమయంలో ఒక దురదృష్టకర సంఘటనలో తన రెండు కళ్ళు కోల్పోయాడు. ఆర్థిక పరిస్థితి బాగోకపోవడంతో అతనికి సొంతంగా ఉండడానికి ఇల్లు కూడా లేక చాలా ఇబ్బందులు పడుతున్నాడు. ఈ పరిస్థితిని గమనించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు వెంటనే స్పందించి బిక్షపతికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా మంగళవారం కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ చేతుల మీదుగా బిక్షపతికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా బిక్షపతి కాంగ్రెస్ ప్రభుత్వానికి, ప్రణవ్ బాబు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, మాజీ ఎంపిపి మాట్ల రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మౌటం కుమారస్వామి, కంభంపాటి ప్రసాద్, ఆన్‌కార్ అశోక్, మౌటం రమేష్, మార్కెట్ డైరెక్టర్ సముద్రాల కృష్ణ, జిల్లా కాంగ్రెస్ ఎస్ఎస్ఎల్ ఉపాధ్యక్షులు గూడెపు మొగిలయ్య, పుల్ల శోభన్, వాయినాల సాంబయ్య, మస్నా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏటీసీతో ఉపాధి అవకాశాలు మెరుగు.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ)తో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని ఏటీసీ కేంద్రాన్ని మంగళవారం పరిశీలించారు.ఏటీసీలోని సీ ఎన్ సీ మ్యాచింగ్ టెక్నీషియన్, ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్, ఇండస్ట్రీయల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫాక్చరింగ్ టెక్నీషియన్, మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ టెక్నీషియన్, మెకానిక్ ఎలెక్ట్రిక్ వెహికల్, వర్చువల్ అనాలిసిస్ అండ్ డిజైనర్ ఎఫ్ఈఎం కోర్సుల్లో బాగంగా వివిధ యంత్రాలపై శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడారు.ఎక్కడి నుంచి వస్తున్నారు.విద్య బోధన,ప్రాక్టికల్ అంశాలపై పలు ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకున్నారు. మొత్తం ఎంత విద్యార్థులు చదువుతున్నారని ప్రిన్సిపాల్ ను అడగగా, 172 మంది విద్యార్థులకు గాను 166 మంది చదువుతున్నారని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి ప్రిన్సిపాల్ తీసుకెళ్లారు. వివిధ కోర్సుల ల్యాబ్ లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు.యువత ఏటీసీ సెంటర్లు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తరగతులకు వచ్చే విద్యార్థులు ప్రతి అంశాన్ని లోతుగా తెలుసుకోవాలని, ప్రాక్టికల్ ను కూడా నిత్యం సాధన చేయాలని సూచించారు. ఈ దశలో నేర్చుకున్న అంశాలు ఉద్యోగానికి, వృత్తి జీవితంలో ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి నిముషం విలువైనదని, తరగతులను వినియోగించుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ కవిత, తహసీల్దార్ జయంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిక ప్రకారం చదివి,ఉన్నత స్థానాలకు ఎదగాలి

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

విద్యార్థినులు ప్రణాళిక ప్రకారం చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షి ంచారు. మోలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకల సందర్భంగా తంగళ్లపల్లి టీఎంఆర్ఈఐఎస్ విద్యాలయం మంగళవారం ఘనంగా నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు, బాలకార్మిక నిర్మూలన అంశాలపై ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఇంటర్ విద్యార్థులు ఏమి చదువుతున్నారు.తర్వాత ఏమి చదువుతారు.వారు ఆసక్తి ఏంటి అని ఇంచార్జి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పలువురు టీచర్లకు ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను నిర్వాహకులు సన్మానించారు.ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రతి విద్యార్థిని నిత్యం తమ విద్యాలయంలోని లైబ్రరీలో బుక్స్, దిన పత్రికలు చదవాలని సూచించారు. సోషల్ మీడియా కు దూరంగా ఉండాలని, పుస్తకాలకు దగ్గరగా ఉండాలని పిలుపు ఇచ్చారు. విద్యార్థిని కుటుంబ నేపథ్యం ఎలా ఉన్నా సరే అత్యున్నత లక్ష ్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. విద్యతోనే వ్యక్తిగత, సామాజిక మార్పు సాధ్యమని




పేర్కొన్నారు. పలు ఉదాహరణలు వివరించారు. మంచిగా చదివే వారికే ఉన్నత అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. అన్ని తరగతుల సిలబస్ ఫిబ్రవరిలోగా పూర్తి చేయాలని, గత పది సంవత్సరాల బోర్డ్ పరీక్ష పేపర్స్ తీసుకొని, ఫైనల్ పరీక్ష వరకు సాధన చేయించాలని ఆదేశించారు. ఈ విద్యాలయం నుంచి విద్యార్థులు వచ్చే ఏడాది పలు జాతీయ విద్య సంస్థల్లో సీటు సాధించాలని ఆకాంక్షి ంచారు.ప్రతి విద్యార్థిని మంచిగా విద్యను అభ్యసించి టీచర్, లాయర్, ఇంజనీర్, డాక్టర్ తదితర వృత్తులు వివిధ ఉద్యోగాల్లో స్థిరపడాలని, ఆర్థికంగా స్వతంత్రత సాధించాలని సూచించారు. ఇష్టపడి చదివి.. ప్రతి సబ్జెక్టులో రాణించాలని, పోషకాహారం నిత్యం తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి భారతి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, తహసీల్దార్ జయంత్, ప్రిన్సిపాల్ ఉర్సా ఫాతిమా,మైనార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

## ఇందిరమ్మ ఇండ్లపై ఎంపీడీవోలు రోజు సమీక్ష చేయాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాత వార్త :



జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై ఎంపీడీవోలు ప్రతి రోజు సమీక్ష చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై జిల్లాలోని జడ్పీ సీఈవో, ఆర్డీవోలు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు ఇతర శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, పీడీ హౌసింగ్ తో కలిసి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ సొంత ఇంటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని, దీనిలో భాగంగా లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ. 5 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేస్తున్నదని తెలిపారు. ఇండ్లు కట్టుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న మహిళా సంఘాల సభ్యులకు డీఆర్డీఓ, మెప్మా నుంచి ఆర్థిక సహాయం అందించాలని సూచించారు. ఇసుక ఇబ్బందులు ఉంటే తహసీల్దార్లతో ఆయా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు మాట్లాడాలని ఆదేశించారు. తమ పరిధిలోని రీచ్ ల నుంచి ఇసుక తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఎంపీడీవో తమ పరిధిలోని పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై రోజు టెలీ కాన్ఫరెన్స్ చేయాలని సూచించారు. పీడీ హౌసింగ్, మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈలు తమ మండలాల్లో ఇండ్ల నిర్మాణాల పురోగతి పరిశీలించాలని ఆదేశించారు. హౌసింగ్, ఇతర అధికారులు తమ పరిధిలో ఇండ్ల ఫోటోలు తీసి ఆన్లైన్లో అప్ లోడ్ చేయాలని, పూర్తి అయిన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించేం దుకు సిద్ధం చేయాలని సూచించారు. త్వరితగతిన తమ సొంత ఇంటి కలను పూర్తి చేసుకునేలా అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీల సభ్యులు ప్రోత్సహించాలని సూచించారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష,

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష జరిమానా విధించబడుతుందని పట్టణ సీఐ కృష్ణ అన్నారు .సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 77 మంది మందు బాబులు పట్టుబడిన వారిని పట్టణ పోలీసులు మంగళవారం కోర్టులో హాజరు పరిచి 77 మంది మందు బాబులకు జరిమానాలు విధిస్తు మేజిస్ట్రేట్ జయశ్రీ తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ తెలిపారు .ముగ్గురికి ఒక్కొక్కరి చొప్పున 6000 రూపాయలు జరిమానా, 25 మందికి ఒక్కొక్కరికి 5000 రూపాయల జరిమాన, ఇద్దరికి ఒక్కొక్కరికి 1500/ రూపాయల జరిమన, 47 మందికి ఒక్కొక్కరికి 1000 రూపాయల జరిమానా విధించినట్లు సిఐ తెలిపారు. సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ, ట్రాఫిక్ ఎస్.ఐ దిలీప్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు . మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి



అవకాశాలకు పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతాయని ,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన పలువురికి జరిమానా

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములో మద్యం సేవించి వాహనం నడిపిన18 మందికి న్యాయమూర్తి జరిమానా విధించినట్లు స్థానిక ఎస్ ఐ అశోక్ మంగళవారం తెలిపారు.పోలీసుల ఆధ్వర్యంలో జరిగిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన18 మందిని కోర్టు కానిస్టేబుళ్లు తిరుపతి,జీవన్ లు జిల్లా రెండవ తరగతి మేజిస్ట్రేట్ జయశ్రీ ముందు ప్రవేశపెట్టగా 26వేల రూపాయలు జరిమానా విధించినట్లు ఎస్ ఐ పేర్కొన్నారు.




## నూతన కమిటీ ఎన్నిక

..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



టీఎస్ యుటిఎఫ్ తంగళ్లపల్లి మండల కమిటీ అధ్యక్షులు గా కొక్కుల బాలరాజు ,ప్రధానకార్యదర్శి గా క్యారం సుధీర్ కుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.జెడ్పిహెచెస్ తంగళ్లపల్లి పాఠశాల ఆవరణలో తంగళ్లపల్లి మండల మహాసభ సమావేశం నిర్వ హించారు.ఈ సమావేశానికి ముఖ్యతిధిగా జిల్లా అధ్యక్షుడు పర్కాల రవీందర్ హాజరయ్యారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని,పెండింగ్ లో ఉన్న డిఏ లను విడుదల చేయాలని,పిఆర్సీని వెంటనే ప్రకటించాలని,స్థానికత ఆధారంగా 317 బాధిత ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు పంపించాలని ఆయన డిమాండ్ చేశారు.అనంతరం టిఎస్ యూ టి ఎఫ్ తంగళ్లపల్లి మండల కమిటీ ని ఎన్నుకున్నారు.అధ్యక్షులు గా కొక్కుల బాలరాజు,ప్రధాన కార్యదర్శి క్యారం సుధీర్ కుమార్ గా,ఉపాధ్యక్షుడు గా చింతకింది నాగరాజు,ఉపాధ్యక్షురాలు గా పసుల సరిత,కోశాధికారి చామంతుల ఆంజనేయులుకార్యదర్శులు గా పోకల కిరణ్,కోడం ప్రశాంతి లు నియామకమయ్యారు.ఈ సందర్బంగా ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని నూతన పాలకవర్గ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోటీఎస్ యుటిఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా మోలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి



సిరిసిల్ల టౌన్, ప్రభాత వార్త

: స్వాతంత్ర సమర యోధుడు, భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రి మోలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రి మోలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకల కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ చిత్ర పటానికి ఇంచార్జి కలెక్టర్ పూల మాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు . అనంతరం మాట్లాడారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో, దేశ విద్యా వ్యవస్థ నిర్మాణంలో మోలానా అబుల్ కలాం ఆజాద్ అందించిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి భారతి, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల పట్ల మక్కువ చూపాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసముతో పాటు శారీరక ఎదుగుదలకు ఉపయోగపడతాయని స్థానిక ఎస్ ఐ అశోక్ పేర్కొన్నారు.మండలములోని గాలిపెల్లి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో జిల్లా స్థాయి జూనియర్ కబడ్డీ టోర్నమెంట్ మరియు ఎంపిక పోటీల ప్రారంభోత్సవానికి ఎస్ ఐ అశోక్ తో పాటు ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ సతీష్ రెడ్డి మంగళవారం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.క్రీడలను స్ఫూర్తిగా తీసుకొవాలని సూచించారు.గెలుపోటములను సమానంగా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పావని,అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మళ్ళారెడ్డి,తిరుపతి,యువజన సంఘ సభ్యులు,వ్యాయమ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





భద్రత చర్యలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు, పోలీసు జగిలాలు, బాంబ్ డిస్పోజల్ టీం తో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు కేంద్ర హోం శాఖ దేశవ్యాప్తంగా హై అలర్ట్ ప్రకటించిన నేపద్యంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్స్ పరిధిలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేశారు. ఈ క్రమంలో జగిత్యాల జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు, రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ లు, జన సమూహం ఎక్కువగా ఉండే పరిసరాల్లో బాంబ్ స్క్వాడ్, పోలీసు జాగిలాలతో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో భాగంగా అనుమానాస్పద వస్తువులు, ప్యాకేజీలు, సంచులు లేదా భద్రతకు ముప్పు కలిగించే అంశాలపై ప్రత్యేక తనిఖీ లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మట్లాడుతూ...ప్రజల సహకారంతోనే భద్రతా చర్యలు సమర్థవంతంగా కొనసాగుతాయని అన్నారు. హై అలర్ట్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా వాహనాలు కనిపించిన సందర్భంలో వెంటనే సమీప పోలీస్ స్టేషన్, లేదా 100 నెంబర్ కి కు సమాచారం అందించాలి అని జిల్లా పోలీస్ శాఖ నిరంతరం ప్రజల రక్షణలో తగిన చర్యలు తీసుకుంటుంది," అని తెలిపారు.

# విద్యనే దేశాభివృద్ధికి మూలం

**జాతీయ విద్యా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న**

**జిల్లా అదనపు కలెక్టర్ బీ.ఎస్ లత**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త



విద్య ద్వారానే జ్ఞానం లభిస్తుందని జిల్లా కలెక్టర్ బీ.ఎస్ లత పేర్కొన్నారు. మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ బీ.ఎస్ లత సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ బీ.ఎస్ లత మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తరువాత మొట్ట మొదటి నెహ్రూ నాయకత్వంలోని క్యాబినెట్ లో మోలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు, ఆయన పుట్టినరోజు సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. హిందీ అరబిక్ బెంగాలీ ఇంగ్లీష్ భాషలలో మోలానా అబ్దుల్ కలాం ఆజాద్ పండితుడని, 11 సంవత్సరాల పాటు విద్యాశాఖ మంత్రిగా పని చేశారని, దేశంలోని అన్ని వర్గాల ప్రజలు చదువుకోవాలని ఆశయంతో కులమత బేధాలు లేకుండా పని చేశారని అన్నారు. మోలానా అబుల్ కలాం ఆజాద్ గారి సేవలను గుర్తించిన ప్రభుత్వం 1992 లో భారతరత్న అవార్డు అందజేసి గౌరవించిందని అదనపు కలెక్టర్ బీ.ఎస్ లత పేర్కొన్నారు. పేదరికం విద్యతో మాత్రమే దూరమవుతుందని భావించి ప్రతి పేదవాడికి విద్య అందే దిశగా చర్యలు తీసుకున్నారని అన్నారు. వ్యక్తిగతంగా మతపరమైన సంప్రదాయాలు పాటిస్తూ మనమంతా భారతదేశంలో భాగమని తెలిపారని అన్నారు. మన రాష్ట్రంలో ప్రభుత్వం మైనారిటీ విద్యపై దృష్టి పెడుతూ గురుకులాలను ఏర్పాటు చేసిందని, ప్రత్యేకంగా మైనారిటీ బాలికల విద్య పై దృష్టి సారించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇక్కడ అన్ని కులాలు వర్గాల వారు కలిసి చదువుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ శాఖ అధికారి చిత్రూ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికీ తెలిసి ఉండాలి

**నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్**

**విజయవంతంగా యూనిటీ 150 ర్యాలీ**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:






సర్దార్ వల్లభాయ్ పటేల్ తోనే అఖండ భారత్ ఐకమత్యంతోనీ ఉన్నదని నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు ..ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ తో కలిసి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఉక్కు మనిషికి ఘన నివాళి"కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ కు చెందిన మై భారత్ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం స్వామి వివేకానంద మినీ స్టేడియం లో యూనిటీ మార్చ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ తో కలిసి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపి అరవింద్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి వల్లనే ఈరోజు అఖండ భారతదేశం ఐకమత్యంగా ఉందని తెలిపారు. మహనీయుల జీవిత చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకొని స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు. సర్దార్ పటేల్ స్ఫూర్తితోనే కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు భారతదేశాన్నీ ఐక్యం చేసిందని తెలిపారు. ప్రధానమంత్రి మోడీ పిలుపుమేరకు ప్రతి జిల్లాలోని పాదయాత్రలు చేపడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ స్వామి వివేకానంద మినీ స్టేడియం ప్రాంగణంలో పాదయాత్రను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. ఈ పాదయాత్ర ఒగ్గుడోలు కళాకారులతో పాటు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ బ్యాండ్ తో ప్రారంభమై జగిత్యాల న్యూ బస్ స్టేషన్ సర్కిల్ నుండి స్వామి వివేకానంద స్టేడియం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. పాదయాత్రలో విద్యార్థులందరూ దేశ భక్తి నినాదాలను చేస్తూ, ప్ల కార్డ్స్ ప్రదర్శిస్తూ పాదయాత్రలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్, ఆర్డీవో మధుసూదన్, డి వై ఎస్ ఓ జి. రవికుమార్ , ఎస్ కే ఎన్ ఆర్ ప్రిన్సిపాల్ డాక్టర్, ఏ. అశోక్ , సర్దార్ 150 జగిత్యాల పాదయాత్ర ప్రోగ్రాం కన్వీనర్ పి. శ్రీనివాస్ , మేరా యువ భారత్ జగిత్యాల జిల్లా డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ ఎం. వెంకట రాంబాబు, మై భారత్ ప్రోగ్రాం అధికారి బి. రవీందర్, ఎన్ఎస్ఎస్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆడెపు శ్రీనివాస్ గారు, వివిధ కళాశాలల అధ్యాపకులు, అధికారులు, ఎన్సీసీ విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు దాదాపు 800 మంది పాదయాత్రలో పాల్గొనడం జరిగింది.

# జగిత్యాల వార్త

## ఇండోస్ వ్యాలీ అగ్రో సీడ్స్ పంట క్షేత్ర ప్రదర్శన

**అధిక దిగుబడి సాధించిన రైతులు**

**జోగి రెడ్డి ,వెంకటేష్ లకు ఘన సన్మానం**

బీర్ పూర్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం తాళ్ల ధర్మారం గ్రామం లో ఏనుగు జోగిరెడ్డి మరియు సల్ల వెంకటేష్ గారి వ్యవసాయ క్షేత్రంలో ఇండస్ వ్యాలీ ఆగ్రో సీడ్స్ వారి ఇండస్ అరుణ్(దొడ్డు రకం) మరియు ఇండస్ 101 అనే వరి వంగడాన్ని పంట క్షేత్ర ప్రదర్శన నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్య లో రైతులు పాల్గొన్నారు. అధిక దిగుబడులు నిచ్చే ఇండస్ వ్యాలీ వారి 101 ప్రాముఖ్యతను కంపెనీ ప్రతినిధులు తెలిపారు. చీడపీడలకు తట్టుకొని అధిక దిగుబడి లు ఇస్తుందని కంపెనీ ప్రతినిధి తెలిపారు. ఈ కార్యక్రమంలో డీలర్ నవదుర్గ ట్రేడర్స్ నవీన్ మరియు డిస్టిబ్యూటర్ విజయలక్షి ్మ ట్రేడర్స్ సారంగాపూర్ ఉపేందర్ గారు పాల్గొన్నారు. మరియు కంపెనీ ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి, లక్ష ్మణ్ పాల్గొనీ వారి వారి వ్యవసాయ క్షేత్రాలు అధిక దిగుబడి రాబట్టిన రైతులు ఏనుగు జోగి రెడ్డి, వెంకటేష్ లను ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. అధిక పంట దిగుబడి సాధించిన జోగి రెడ్డి ఉత్తమ రైతుగా రైతులందరికీ ఆదర్శమని మంచి విత్తనాలు వాడటం ద్వారానే అధిక దిగుబడి సాధ్యమైందని ఈ సందర్భంగా డీలర్లు తెలియజేశారు.

## శ్రీ సత్యసాయి సేవా సమితి, జగిత్యాల ఆధ్వర్యంలో

## ఇద్దరి పేద యువతిల వివాహానికి ఆర్దిక సహాయం

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



రాయికల్ గ్రామానికి చెందిన సుజాత, ఎండపెల్లి గ్రామానికి చెందిన భావన ఇద్దరు పేద యువతిల వివాహం నిశ్చయం అయ్యింది వారు ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉండి ఎటువంటి ఆధారం లేక పోవడం వలన వారి బంధువులు సత్యసాయి సంస్థ దృష్టికి తీసుకురావడం జరిగింది, సంస్థ వీలైన సహాయం అర్థించడం జరిగింది. శ్రీ సత్యసాయి సేవా సమితి, జగిత్యాల ఆధ్వర్యంలో సంస్థ ద్వారా తక్షణమే స్పందించి భక్తులు శ్రీ మార లక్ష్మీనారాయణ భాగ్యలక్ష్మి,శ్రీ అర్వపేల్లి వేణుగోపాల్ అనుపమ గార్ల ఆర్థిక సహకారంతో అమ్మాయిల వివాహం నకు కావలసిన ముఖ్య వస్తువులైన దాదాపు మొత్తం 36,000 రూపాయల విలువ గల (ఒక్కొక్కరికి 18,000 రూపాయల విలువ) బంగారు మంగళ సూత్రం , వెండి మెట్టెలు, పెళ్లి చీర , మంగళ హారతి సెట్, కన్యాదాన తాంబూలం మరియు చెంబు, స్టీల్ బిందె , ప్లేట్లు , గ్లాసులు తదితర వస్తు సామాగ్రిని, అలాగే 25రేబ్బి బియ్యం ను ఒక్కొక్కరికి అందచేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సత్యసాయి సంస్థ తరపున కన్వీనర్ బట్టు రాజేందర్, చిటుమల్ల లక్ష్మీనారాయణ , ఎర్ర సత్తయ్య, పిప్పరి ఆంజనేయులు, కట్కూరి మల్లేశం , ఎర్రోజుల రాజశేఖర్ మరియు మహిళా సభ్యులు గుండ అర్చన, గోపం లత, బొంకూరి వసుంధర తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శతజయంతి ఉత్సవాలు విజయవంతం చేయండి

## మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:
1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ 2025 డిసెంబర్ 26 నాటికి వందేళ్ల పూర్తి చేసుకుంటున్న తరుణంలో దేశవ్యాప్తంగా ఉత్సవాలు నిర్వహించుకుంటుందని,ఈ నేపథ్యంలో రాష్ట్రంలో శతజయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని డిసెంబర్ 15వ తేదీ నుండి 21వ తేదీ వరకు ఆదిలాబాద్ జిల్లా జోడే ఘాట్ నుండి భద్రాచలం వరకు జరుగు రాష్ట్ర ప్రచార జాతాను విజయవంతం చేయాలని సిపిఐ శ్రేణులకు సిపిఐ జాతీయ మాజీ కార్యవర్గ సభ్యుడు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం కార్యవర్గ సభ్యురాలు గూడెం లక్ష్మీ అధ్యక్షతన నిర్వహించారు.సమావేశమునకు ముఖ్యఅతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ భారతదేశాన్ని బ్రిటిష్ పాలకుల నుండి విముక్తి చేయడానికి దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందన్నారు.సమ సమాజ నిర్మాణం కోసం,వర్గ దోపిడీకి వ్యతిరేకంగా పెట్టుబడిదారీ విధానాన్ని వ్యతిరేకిస్తూ కార్మిక,కర్షక,ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తున్న పార్టీ సిపిఐ అని తెలిపారు.ప్రజల కోసం,వారి సమస్యల పరిష్కారం కోసం ఎంతో మంది కమ్యూనిస్టు యోధులు తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన చరిత్ర సిపిఐ కి




ఉందన్నారు.నాడు కాన్పూర్,మీరట్ కుట్ర కేసులు పెట్టి ఎంతోమంది సిపిఐ నాయకులను నిర్బంధించినా మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగిన పార్టీ సిపిఐ అని వివరించారు. స్వాతంత్రం సిద్ధించిన తర్వాత దేశ ప్రజల సంక్షేమం కోసం,బ్యాంకుల జాతీయకరణ కోసం,భూ సంస్కరణల కోసం, భూమికోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన పార్టీ సిపిఐ అని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పొనగంటి కేదారి,అందె స్వామి కసిరెడ్డి సురేందర్ రెడ్డి,బత్తుల బాబు,నాగెల్లి లక్ష్మారెడ్డి, కొయ్యడ సృజన్ కుమార్,బోయిని అశోక్,గూడెం లక్ష్మి,పిట్టల సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

## అచీవర్స్ విద్యార్థులకు మోటివేషన్ తరగతులు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:
కరీంనగర్ కొతిరాంపూర్ లోని అచీవర్స్ ఆక్టివ్ పాఠశాలలో మంగళవారం హైస్కూల్ విద్యార్థులకు మోటివేషన్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రముఖ మోటివేటర్ రఘు బుక్కపట్నం, వి4సి ఫౌండర్ కె .వేణుగోపాల్ రెడ్డి పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. వెంకటేశ్వర్లు,ప్రిన్సిపాల్ సి.హెచ్. పల్లవిలు హాజరయ్యారు. రఘు బుక్కపట్నం మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు తమ ఎంచుకున్న రంగంలో ఏ విద్యలోనైనా ఎలా ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చో వివరించారు.చేసే పని మీద శ్రద్ధ పెడితే ఫలితం తప్పకుండా వస్తుందన్నారు.ఏ రంగంలోనైనా అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు దక్కుతదన్నారు.అవార్డులతో పాటు రివార్డులను కూడా అంగీకరిస్తే జీవితంలోని ఒడిదుడుకులను తట్టుకొని నిలబడగలుగుతామని



తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సి.హెచ్. పల్లవి మాట్లాడుతూ విద్యార్థులకు జీవితంలో ఎదురయ్యే సమస్య లను, పోటీ ప్రపంచంలో పరీక్షలను ఎలా ఎదుర్కోవాలనే ఉద్దేశ్యంతో ఈ సమావేశం నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్నేహిత 2.0 అవగాహన సదస్సు

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:



తెలంగాణ ఆదర్శ పాఠశాల ఎలగందల్ విద్యార్థులకు చైల్డ్ హెల్ప్ లైన్ సర్వీసెస్ గురించి మొబైల్ వాడకం, పోషకాహారం,బాలికల సామాజిక భద్రతపై అవగాహన సదస్సు స్నేహిత 2.0 కార్యక్రమం మంగళవారం వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు.సదస్సులో డాక్టర్ శ్రావిక మాట్లాడుతూ... విద్యార్థినీలకు గుడ్ టచ్ ,బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు. మొబైల్ వాడకంపై పరిమితులు ఉండాలని విద్యార్థులు వాటికి బానిస కాకూడదన్నారు. మొబైల్ ద్వారా సామాజిక భద్రతకు భంగం వాటిల్లకుండా చూసుకోవాలని తెలిపారు. డ్రగ్స్ పట్ల గంజాయి పట్ల అవగాహన పెంచుకొని విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలని కోరారు. విద్యార్థులు తమకు ఇబ్బంది కలిగిన ఏ విషయం నైనా 1098 కి ఏ సమయంలోనైనా కాల్ చేయవచ్చని తెలిపారు. కాల్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని చెప్పారు.విద్యార్థులు తమకు సంబంధించిన విషయాల్లోనే కాకుండా తమ చుట్టుపక్కల కుటుంబాలలో ఇతరులకు జరిగే ఏ అన్యాయం అయిన 1098 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.విద్యార్థులు పోషక ఆహారంతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని బలంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే మనిషి సమాజాన్ని నిర్మించగలడని తెలిపారు.అన్ని శాఖల సమన్వయంతో జరిగిన స్నేహిత 2.0 సదస్సులో ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్స్,డబ్ల్యూ.సి.డి ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, తెలంగాణ ఆదర్శ పాఠశాల ఎలగందల్ ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్,విద్యార్థులు పాల్గొన్నారు.

## హలో మాల.. చలో ఢిల్లీ

### రాజ్యాంగ హక్కుల సాధన సభ

### విజయవంతం చేద్దాం

శంకరపట్నం, ప్రభాతవార్త:
రాజ్యాంగ హక్కుల సాధన కోసం నవంబర్ 26 న హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జాతీయ మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు అన్నారు. శంకరపట్నం మండల కేంద్రంలో జాతీయ మాల మహానాడు మండల శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో ఢిల్లీలో జరిగే రాజ్యాంగ హక్కుల సాధన సభ కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు మాలల రాజ్యాంగ హక్కుల సాధన కోసం హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నవంబర్ 26 న నిర్వహించడం జరుగుతుందన్నారు. మాలలపై జరుగుతున్న అక్రమాలను నిలదీస్తూ ,రాజ్యాంగ విరుద్ధంగా జీవో 99 రోస్టర్ విధానాన్ని తిరిగి పునః సమీక్షించాలని, అలాగే ఎస్సీ రిజర్వేషన్ 15 నుంచి 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. దేశంలో ఎస్సీ, ఎస్టీల పై జరుగుతున్న



దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంలో 41 సిఆర్పి సెక్షన్ ద్వారా నిందితులను అరెస్టు చేసే అవకాశం లేకుండా పోతుందని, వెంటనే 41 సిఆర్పి సెక్షన్ రద్దు చేయాలన్నారు. ఇలాంటి 12 అంశాలతో కూడిన డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతియా మహానాడు జిల్లా అధ్యక్షుడు కాడే శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జి లింగం కుమార్, సుంకే నరేందర్, స్థానిక నాయకులు గరిగె ప్రభాకర్, బక్కి రాజనర్సు, నిరటి రవి, బక్కి రాజు, ప్రణదీప్, అజయ్, నవీన్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు




## 14న ఘనంగా కార్తీక దీపోత్సవం

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని, కరీంనగర్ పట్టణ ప్రజలందరికీ సామూహిక దీపారాధనలో పాల్గొనే అవకాశం కల్పించాలనే సదుద్దేశ్యంతో, నవంబర్ 14 (శుక్రవారం) సాయంత్రం 6:00 గంటలకు, కరీంనగర్ గాంధీ రోడ్‌లోని తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) కళ్యాణ మండపం ఆవరణలో కార్తీక దీపోత్సవం నిర్వహించనున్నట్లు కార్తీక దీపోత్సవ సమితి మంగళవారం ప్రకటించింది.ఈ సందర్భంగా కార్తీక దీపోత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పోల్సాని సుగుణాకర్ రావు మీడియాతో మాట్లాడుతూకార్తీక మాసం అత్యంత విశిష్టమైనదన్నారు. ఆధ్యాత్మిక మాసంగా పరిగణిస్తారని తెలిపారు. శివకేశవుల ఇరువురినీ పూజించడం ఈ మాసం ప్రత్యేకత, దీపం వెలిగించడం ద్వారా చెడు అనే చీకటిని పారదోలి, వెలుగు అనే జ్ఞానాన్ని మరియు దైవకృపను పొందవచ్చు," అని తెలిపారు.ఈ కార్యక్రమం బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర శర్మ మార్గదర్శకత్వంలో, పర్యవేక్షణలో జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా వారు భక్తులకు ఆధ్యాత్మిక సందేశం, ప్రవచనం అందజేస్తారని తెలిపారు.దీపారాధనకు కావలసిన ప్రమిదలు, నూనె, వత్తులు మొదలైన అన్ని సామాగ్రులు కార్తీక దీపోత్సవ సమితి ద్వారానే సమకూర్చ బడతాయన్నారు. కరీంనగర్ పట్టణ భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని, తమ చేతులతో దీపాలను వెలిగించి, అనంతరం తీర్థప్రసాదం స్వీకరించి భగవంతుని కృపకు పాత్రులు కావాల్సిందిగా పోల్సాని సుగుణాకర్ రావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గంప జగన్ , మహిపాల్, దుర్గం మారుతి, తాడూరి బ్రహ్మం, గుడిపాటి జితేందర్ రెడ్డి, తోట రాజేందర్, కామారపు నరహరి, దేవిశెట్టి హన్మాండ్లు, విశ్వనాథం, పిట్ల స్వామి, మల్లేశం, తిరుపతి, విజయలక్ష్మి, చంద్రకళ, కాటకం చంద్రయ్య,మొలుగురి కిషోర్,పాల్గొన్నారు.

## జడ్జిలకు ఘనంగా వీడ్కోలు

కరీంనగర్ లీగల్,ప్రభాతవార్త:




కరీంనగర్ జిల్లా కేంద్రంలో సీనియర్ సివిల్ జడ్జిలుగా విధులు నిర్వహించిన ఇద్దరు న్యాయమూర్తులు పదోన్నతిపై బదిలీ అయిన సందర్భంగా వారిని కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించి, వీడ్కోలు తెలిపారు. కరీంనగర్ జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి వెంకటేష్ మేడ్చల్ పోక్సో కోర్టుకు,కరీంనగర్ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీలేఖ సంగారెడ్డి పోక్సో కోర్టుకు అదనపు జిల్లా జడ్జిలుగా పదోన్నతి పొంది బదిలీ అయ్యారు. జిల్లాకోర్టు ఆవరణలోని న్యాయ సేవా సదన్ లో ఏర్పాటుచేసిన ఈ వీడ్కోలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి ఎస్ శివకుమార్ హాజర య్యారు.అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజు,ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ ల ఆధ్వర్యంలో న్యాయ మూర్తులను శాలువా మెమెంటోలతో సత్కరించి ఘనంగా వీడ్కోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్రములోని న్యాయమూర్తులు, న్యాయవాదులు,పాల్గొన్నారు.

## హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో డాగ్ స్క్వాడ్స్‌తో పోలీసుల విస్తృత తనిఖీలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:





దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం రాత్రి జరిగిన ఆత్మహుతి దాడిని దృష్టిలో పెట్టుకోని కేంద్ర ఇంటెలిజెన్స్ నిఘా వర్గాల ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక్కసారిగా అప్రమత్తం అయ్యింది. ప్రభుత్వ ఇంటెలిజెన్స్ నిఘా వర్గాల ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల పరిధిలో ఆయా జిల్లాల పోలీస్ కమీషనర్ల ఆదేశాలతో మంగళవారం కరీంగనర్ జిల్లా హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, కమలాపూర్, శంకరపట్నం, సైదాపూర్ మండలాల పరిధిలో పోలీస్ యంత్రాంగం ఒక్కసారిగా అప్రమత్తమై అనుమానస్పద ప్రాంతాలలో పొద్దుస్తూమానం అనుమానస్పద ప్రాంతాలలో విస్తృతంగా తనీఖీలు చేపట్టారు. జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాలలో ఏసిపి వాసంశెట్టి మాధవి ఆధ్వర్యంలో సిఐ రామకృష్ణ గౌడ్, ఎస్ఐ యూనస్ ఖాన్ ఆధ్వర్యంలో జిల్లా నుండి వచ్చిన ప్రత్యేక 4 డ్వాగ్ స్క్వాడ్స్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని రైల్వే స్టేషన్, ఆర్టీసి బస్‌స్టాండ్, ఆర్టీసి కార్గో కార్యాలయాలలో మరిన్ని అనుమానస్పద ప్రదేశాలలో పోలీస్ అధికారులు, సిబ్బంది విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఇటు హుజురాబాద్ పట్టణంలోని బస్టాండ్, ఆర్టీసి కార్గో కార్యాలయం, పరకాల క్రాస్ రోడ్ లతో పాటు పట్టణంలోని మరికొన్ని అనుమానస్పద ప్రాంతాల్లో డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించారు. దీనితో ఎక్కడ ఏం జరుగుతుందన్నా భయంతో రైల్వే ప్రయాణికులు, ఆర్టీసి ప్రయాణికులు ఒక దశలో బెంబెలెత్తిపోయారు. ఈ సందర్భంగా సిఐ రామకృష్ణ గౌడ్, ఎస్ఐ యూనస్ ఖాన్ లు మాట్లాడుతూ... వ్యాపార సంస్ధలు, జన సాంద్రత ప్రదేశాలలో అనుమానస్పదంగా కన్పించే వ్యక్తులు గాని, అనుమానస్పద వస్తు సామాగ్రి కనిపించిన, ప్రజలకు అనుమానం వచ్చిన సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలో అధికారులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీల్లో నార్కోటిక్స్ ఇన్స్పెక్టర్ పుల్లయ్య, ఎస్ఐ యూనస్ అహ్మద్, పోలీసులు పాల్గొన్నారు.

## ఫుడ్ పాయిజన్ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకుల డిమాండ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం మధ్యాహ్న భోజన పథకంలో విషాహారం (ఫుడ్ పాయిజన్) కారణంగా 26 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. వారిని వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ సంఘటనపై హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వారు పాఠశాల సిబ్బందిని, విద్యార్థుల తల్లిదండ్రులను పరామర్శించారు. అనంతరం వారు సంబంధిత అధికారులైన ఫుడ్ ఇన్‌స్పెక్టర్, తహశీల్దార్, స్థానిక ఎంఈఓ లను కలిసి పరిస్థితిపై ఆరా తీశారు. మధ్యాహ్న భోజన పథకంలో జరిగిన లోపాలు, నిర్లక్ష్యంతో కూడిన విషయాలను తెలుసుకున్నారు. కాంగ్రెస్ నాయకులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులకు ధైర్యం చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా పాఠశాల సిబ్బంది కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమస్యకు కారణమైన వ్యక్తులు, నిర్వాహకులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను వారు కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి, మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొనగంటి మల్లయ్య, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక, శివకుమార్, సేవాదళ్ పట్టణ అధ్యక్షుడు పవన్, కౌన్సిలర్లు బొంగోని వీరన్న గౌడ్, పిట్టల రమేష్, శ్రీహరి, యువజన కాంగ్రెస్ నాయకులు దొడ్డే నవీన్, సందీప్, ప్రణయ్, ప్రవీణ్, సురేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా దొంత రమేష్ జన్మదిన వేడుకలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మాజీ కో ఆర్డినేటర్ దొంత రమేష్ జన్మదినం సందర్భంగా మంగళవారం శివాలయంలో కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించి కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేశిని కోటి హాజరై వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దొంత రమేష్ ఎంతో మంది పేదలకు సహాయం చేశారని, ఈ ప్రాంతానికి సుపరిచితులైన రమేష్ రానున్న రోజుల్లో మంచి ఉన్నతమైన పదవులు రావాలని, ఆ భగవంతుని ఆశీర్వాదం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న, ఎలగందుల స్వరూప, శ్రీహరి, పిట్టల శ్వేత, రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు పంజాల అజయ్, కాంగ్రెస్ నాయకులు పాతకాల అనిల్, రామచంద్రం, మాటేటి రాజు, సందీప్, మహేష్, ప్రణయ్, పాతకాల రమేష్, రాచమల్ల మధుకర్, గురుకుంట్ల శ్రీకాంత్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ మీట్ కు ఎంపికైన చల్లూరు పాఠశాల విద్యార్థి

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం చల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి అదే మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మణిదీప్ ఇటీవల పెద్దపల్లి జిల్లా గొర్రెపల్లిలో జరిగిన 69 వ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్‌జిఎఫ్ అండర్ – 14 వాలీబాల్ పోటీల్లో రెండవ స్థానం సాధించిన కరీంనగర్ జట్టు స్టేట్ మీట్ కు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.సంపత్ కుమార్ చారి మంగళవారం తెలిపారు. కాగా మణిదీప్ ను ప్రధానోపాధ్యాయునితో పాటు ఫిజికల్ డైరెక్టర్ రజని, సీనియర్ క్రీడాకారుడు నాని, ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.

# హుజూరాబాద్ వార్త

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్టు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:





జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా యూసఫ్‌గూడా ఇంచార్జిగా నియమితులైన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేయడంపై బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. యూసఫ్‌గూడా పోలింగ్ కేంద్రాల వద్ద కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున రిగ్గింగ్‌కు పాల్పడు తున్నారన్న సమాచారంతో అక్కడికి వెళ్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు అప్రజాస్వామికంగా అదుపులోకి తీసుకోవడం తీవ్రంగా ఖండించదగిన విషయమని బిఆర్ఎస్ పేర్కొంది. ప్రజాస్వామిక పద్ధతుల్లో గెలవలేకపోయిన కాంగ్రెస్ పార్టీ, అధికార దుర్వినియోగానికి దిగజారిందని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి విమర్శించారు. పోలీసులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి తొత్తులుగా మారారని ఆయన ఆరోపించారు. రిగ్గింగ్ చర్యలపై ఎన్నికల కమిషన్‌కు ఇప్పటికే ఫిర్యాదు చేశామని బిఆర్ఎస్ తెలిపింది. ప్రజా ప్రతి నిధులను, బిఆర్ఎస్ నాయకులను అప్రజాస్వామికంగా అరెస్ట్ చేయించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ నైతికంగా ఓటమిని ఒప్పుకుందని బిఆర్ఎస్ స్పష్టం చేసింది. కాంగ్రెస్ చర్యలను కఠినంగా ఖండిస్తున్నట్లు పార్టీ ప్రకటించింది.

## స్నేహిత పై విద్యార్థులకు అవగాహన

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం కోర్కల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్, ప్రకాశమ్మ అధ్యక్షతన విద్యార్థులకు స్నేహిత రెండవ దశ కార్యక్రమం పై అధికారులు పిల్లలకు సేఫ్ టచ్, ఆన్ సేఫ్ టచ్, బాల్య వివాహాలు, ఫోన్ అడిక్ట్, పోషకాహారం, ఆరోగ్యం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి సురేంద్ర కుమార్, వైద్యులు సుచరిత, భాగ్య లక్ష్మి, చైల్డ్ వెల్ఫేర్ ఉద్యోగి స్వప్న, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్యామల, ఎఎన్ఎం లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# జాతీయ కరాటే పోటీల్లో గోదావరిఖని కరాటే విద్యార్థుల సత్తా!

### చరణ్, వైష్ణవికి బంగారు పతకాలు

### ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కైవసం

గోదావరిఖని, ప్రభాత వార్త:

వరంగల్‌లో గురు షాటోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే టోర్నమెంట్‌లో గోదావరిఖనికి చెందిన డ్రాగన్ షాటోకాన్ కరాటే క్లబ్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ టోర్నమెంట్‌లో విద్యార్థులు పలు పతకాలు సాధించడంతో పాటు, ఓవరాల్ గ్రాండ్ ఛాంపియన్‌షిప్‌ను కూడా కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా క్లబ్ వ్యవస్థాపకుడు, కరాటే మాస్టర్ పసునూటి చందు మాట్లాడుతూ... సీనియర్ బాలుర విభాగంలో బ్రౌన్ బెల్ట్ స్పారింగ్ విభాగాల్లో టింగు జయసాయి చరణ్‌లు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి బంగారు పతకాలను గెలుచుకున్నారు. అలాగే, జూనియర్, సబ్‌జూనియర్ కాటా, స్పారింగ్ విభాగాల్లో పసునూటి రియాన్ష్, ఆయన్ష్ టింగు, సాయి వైష్ణవి, వాసికర్, గాధర్ల సహస్ర, భవాని, స్పందన, తాన్వి కృష్ణ, ఎం.డి. రేహన్, ఎం.డి.



జైన్, స్మితేష్, సుహీరా అన్వా, అనన్య, సాయి రోషన్, అక్షయ్, అభిషేక్, సాత్విక్ నందన్, భార్గవ రామ, రోనీత్ కుమార్, నందిని రాజ్ లు బంగారు, వెండి, కాంస్య పతకాలను సాధించినట్లు తెలిపారు. జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలను డబ్ల్యూఎఫ్ఎస్‌కేఓ తెలంగాణ చీఫ్ వి. చంద్రశేఖర్, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాలల ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

# 42శాతం రిజర్వేషన్లు సాధించే వరకూ బిసిల పోరాటం ఆగదు

### బిసి జెసి జిల్లా వైస్ చెర్మన్‌గా నియమితులెన కొండి సతీష్

### నియామక ఉత్తర్వులు అందజేస్తున్న జిల్లా చెర్మన్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

బిసిలకు రాజ్యాంగ బద్ధంగా 42శాతం రిజర్వేషన్లు సాధించే వరకూ బిసిల పోరాటం ఆగదన్నారు. బిసి జెఎసి జిల్లా వైస్ (చెర్మన్‌గా నియమిత్కులెన కొండి సతీష్ అన్నారు. రాష్ట్ర బిసి జెఎసి ఆదేశాల మేరకు జిల్లా వైస్ (చెర్మన్‌గా పెద్దపల్లి పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకుడు, సామాజిక ఉద్యమ కారుడు, సామాజిక విశ్లేషకుడు కొండి సతీష్‌ను జిల్లా వైస్ (చెర్మన్‌గా నియమిస్తూ జిల్లా చెర్మన్ దాసరి ఉషా నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం సతీష్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ బిసి సంఘాలు, కుల సంఘాలు, యువజన సంఘాలను కలుపుకొని సమష్టిగా పోరాడు తామన్నారు. బిసిలు రాజ్యాధి కారం చేపట్టే విధంగా ప్రత్యేక కార్యాచరణతో, ఉద్య మిస్తూ ముందుకు సాగుతామన్నారు. జిల్లా వ్యాప్తంగా అత్యధిక సం ఖ్యలో ఉన్న బిసిలను సంఘటితం చేస్తూ ఉద్యమాన్ని బలోపేతం చేస్తామ న్నారు. తనపై నమ్మకంతో జిల్లా వైస్ (చెర్మన్‌గా అవకాశం ఇచ్చిన రాష్ట్ర బిసి జెఎసి నాయ కులు ఆర్.కృష్ణయ్య, బిసి జెఎసి వర్కింగ్ చెర్మన్ జాజుల శ్రీని వాస్, బిసి జెఎసి జిల్లా (చెర్మన్ దాసరి ఉషాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# వందేమాతర స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేయాలి

### బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్

జూలపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా బీజేపీ వందేమాతర 150 సంవత్సరాల కార్యక్రమ కో కన్వీనర్ తీగల అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో జూలపల్లి బాయ్స్ హై స్కూల్ లో స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతర గీతం ప్రాముఖ్యత అంశం పైన విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న నరేంద్రమోడీ ప్రభుత్వం బంకించంద్ర చటర్జీ రచించిన ఆనందమఠ్ గ్రంథం నుంచి వెలువడిన జాతీయగీతమైన వందేమాతరం రచించబడి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా నేటితరానికి గేయం విశిష్టతను చాటిచెప్పేలా ఉత్సవాలను చెపట్టిందని తెలిపారు. దేశభక్తిని జాతీయవాదాన్ని యువతలో మేల్కొల్పే అత్యున్నతమైన పవిత్రమైన సాధనం వందే



మాతరమని అన్నారు. స్వాతంత్ర ఉద్యమకారులలో దేశభక్తిని, ప్రేరణను, స్ఫూర్తిని త్యాగ గుణాన్ని ఇచ్చిన ఏకైక సాధనం వందేమాతరం అన్నారు. ఆరోజు కాదు ఈరోజు కూడా యువతలో దేశభక్తిని జాతీయవాదాన్ని ఈ సమాజం పట్ల బాధ్యతని పెంపొందించే పవిత్రమైన సాధనం వందేమాతరమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మేరుగు కనకయ్య, కంచి శ్రీనివాస్, దొడ్ల రాజయ్య, నాగుల అన్వేష్ పాల్గొన్నారు.

# పేద వైద్య విద్యార్థినికి రూ.15వేల ఆర్థిక సహాయం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి బంధంపల్లికి చెందిన నిరుపేద వైద్య విద్యార్థి అల్లం శ్రీహర్షిణి పుస్తకాల కోసం పెద్దపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ వెంకటేష్వర్ రావు రూ.15వేల ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారు. అల్లం శ్రీహర్షిణి గత సంవత్సరం నీట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరచి మంచిర్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ మొదటి సంవత్సరంలో చేరింది. ఆర్థిక ఇబ్బందులలో ఉన్న వారి కుటుంబం అమ్మాయికి బుక్స్ కొనుగోలు చేసేందుకు లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి చార్టర్ ప్రెసిడెంట్ పూర్వ లయన్స్ క్లబ్ గవర్నర్ డాక్టర్ వెంకటేశ్వర్ రావు ముందుకు వచ్చి అప్పన్నపేటలోని లయన్స్ భవన్‌లో ఈ సహాయం అందించారు. ఈ



కార్యక్రమంలో రీజియన్ (చెర్మన్ రేకులపల్లి శశాంక్, క్లబ్ ప్రెసిడెంట్ బోడకుంట రాంకిషన్, సెక్రెటరీ లయన్ మీసాల సత్యనారాయణ, ట్రెజరర్ లయన్ కళాషికం మహేందర్ రావు, కావేటి రాజగోపాల్, రమేష్, క్లబ్ సభ్యులున్నారు.

# అధ్వాన్నంగా మారిన జిడికె 1వ ఇంక్లయిన్ రైల్వే అండర్ బ్రిడ్జీ రోడ్డు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 1వ ఇంక్లయిన్ రైల్వే అండర్ బ్రిడ్జీ రోడ్డు పూర్తి అధ్వాన్నంగా ఉందని సిపిఐ జిల్లా కౌన్సెల్ సభ్యుడు తొడుపునూరి రమేష్ కుమార్, ఎఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్ అన్నారు. మంగళవారం వారు జిడికె 1వ ఇంక్లయిన్ రైల్వే అండర్ బ్రిడ్జీ రోడ్డును వారు పరిశీలించారు. ఈ రోడ్డు గుండా గోదావరిఖనికి సమీప ప్రాంతాల ప్రజలు, వాహన దారులు వెళ్తారని తెలిపారు. రోడ్డు అధ్వాన్నంగా మారి ఈ మార్గంలో వెళ్లేటప్పుడు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. రోడ్డుపై బురద నీరు, రోడ్డు ప్రక్కన చెత్త కుప్పలు ఉన్నాయన్నారు.






# 15, 16 తేదీల్లోసీఐటీయూ జిల్లా మహాసభలు

### వేల్పుల కుమారస్వామి

గోదావరి ఖని, ప్రభాత వార్త:



సీఐటీయూ పెద్దపల్లి జిల్లా నాలుగో మహాసభలు ఈ నెల 15, 16 తేదీల్లో పెద్దపల్లిలోని ఎం.బి. గార్డెన్‌లో జరగనున్నట్లు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వేల్పుల కుమారస్వామి తెలిపారు. ఈ సభలను జయప్రదం చేయాలని ఆయన అనుబంధ యూనియన్ల కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం సింగరేణి కాంట్రాక్టు కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, ట్రాన్స్‌పోర్టు, మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల అడ్డాలపై కరపత్రాలను విడుదల చేసి, పంపిణీ చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు కుమారస్వామి మాట్లాడుతూ.. మహాసభలకు సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య, భూపాల్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, వీందర్, రాజు, రవి, ఓదెలు, స్వప్న, సంధ్య, దీక్ష కుమారి, శాంతి, ప్రసాద్, వసంత, మదు, రాజేందర్, కోమల, కుమార్, సుధాకర్, ఐలక్క, చెంద్రయ్య, శేకర్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమానితులు తారస పడితే పోలీసులకు సమచారమివ్వండి

### పెద్దపల్లి డిసిపి పి.కరుణాకర్, ఎసిపి గజ్జి కృష్ణ

### పెద్దపల్లి బస్టాండ్, రైల్వే స్టేషన్‌లో బాంబ్ స్క్వాడ్ విస్తృత తనిఖీలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి పరిధిలో ఎవరైనా అనుమానితులు, అనుమానాస్పదంగా ఉన్న వస్తువులు, బ్యాగులు తారస పడితే వెంటనే పోలీసులకు సమచారమివ్వాలని పెద్దపల్లి డిసిపి పి.కరుణాకర్, ఎసిపి గజ్జి కృష్ణ సూచించారు. పెద్దపల్లి పోలీసుల ఆధ్వర్యంలో డిసిపి పి.కరుణాకర్, ఎసిపి గజ్జి కృష్ణ నేతృత్వంలో బస్టాండ్, రైల్వే స్టేషన్, మార్కెట్, రద్దీ ప్రదేశాల్లో బాంబు స్క్వాడ్ విస్తృత తనిఖీలు చేపట్టింది. ఢిల్లీలో జరిగిన బాంబ్ బ్లాస్ట్ నేపథ్యంలో రామగుండం సిపి అంబర్ కిషోర్ ఆదేశాలతో ఈ తనిఖీలు చేపట్టారు. ఎవరైనా అనుమానితులు, మీమీ ప్రదేశాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరించిన, రద్దీ ప్రాంతాల్లో అనుమానస్పదంగా ఎవరైనా వ్యకులు వస్తువులు, బ్యాగులు వదిలి వెళ్లడం లాంటివి గుర్తిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. ఈ తనిఖీల్లో సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ లక్ష్మణ్ రావు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ

పెద్దపల్లి, ప్రభాతవార్త:

కోర్టు ఉత్తర్వులను ఉల్లంగిస్తూ, ట్రయల్‌కు గైర్హాజరవుతున్న రాఘవాపూర్‌కు చెందిన మార్కు సదానందంపై మంగళవారం పెద్దపల్లి మెజిస్ట్రేట్ నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేశారు. దీంతో మార్కు సదానందంను పెద్దపల్లి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ మాట్లాడుతూ నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ కాబడిన వారిని పట్టుకునేందుకు పెద్దపల్లి సబ్ డివిజన్ పరిధిల ప్రత్యేక టీం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేసులలోని నిందితులు కోర్టు ఆదేశాలను పాటిస్తూ సక్రమంగా హాజరు కావాలని సూచించారు.

# బాలికల్లో ధైర్యం, భరోసా నింపేందుకే ..స్నేహిత

ప్రతి పాఠశాలలో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు
ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకే
..శుక్రవారం సభ
జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





**గంగాధర,ప్రభాత వార్త:** బాలికల్లో ధైర్యం, భరోసా నింపేందుకే స్నేహిత కార్యక్రమం, మహిళలకు ఆరోగ్యం పై అవగాహన పెంచేందుకే శుక్రవారం సభకు శ్రీకారం చుట్టినట్లు కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మంగళవారం గంగాధర మండలం గర్షకుర్తి ప్రభుత్వ పాఠశాలలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్నేహిత2 అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలికల భద్రతకు పెద్దపీట వేస్తూ ప్రతి పాఠశాలలో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఫిర్యాదుల పెట్టె తాళం చెవి నోడల్ ఆఫీసర్, షీ టీం సిబ్బంది వద్ద ఉంటుందని.. విద్యార్థినులు తమకు జరిగిన ఇబ్బందులను పేపర్ పై రాసి ఇందులో వేస్తే అధికారులే విచారించి కారకులపై చర్యలు తీసు కుంటారని వివరించారు. ఎవరైనా వేధించినా, అసభ్య కరంగా ప్రవర్తించినా ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ 1098, 100కు సమాచారం ఇవ్వాలని బాలికలకు సూచించారు. పోక్సో చట్టం గురించి వివరించారు. తల్లిదండ్రులు సైతం పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమ నించాలని.. వారితో స్నేహంగా ఉంటూ అన్ని విషయాలు తెలుసుకోవాలని సూచించారు. ఏ బి సి ఆఫ్ లైఫ్ రైమ్ లో భాగస్వాములైన ఘర్షకుర్తి ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు. బాగా చదివి ఉన్నత స్థానాలకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వేదికపై విలువలు తెలిపే ప్లకార్డులు ప్రదర్శించారు. లక్నోలో జాతీయ స్థాయి ఉపాధ్యాయుల సదస్సులో ఈ పాటను ప్రదర్శించారు.



పరిష్కార వేదికగా శుక్రవారం సభ.. వివిధ రకాల సమస్యలకు పరిష్కార వేదికగా శుక్రవారం సభ నిలుస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. మహిళలకు ఆరోగ్య, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అనంతరం గర్భిణీలకు సీమంతం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. సీడబ్ల్యూసీ చైర్మన్ ధనలక్ష్మి మాట్లాడుతూ అనాధలు, బాల్య వివాహాలు, సంరక్షణ కొరవడిన పిల్లల గురించి తెలిస్తే మాకు సమాచారం ఇవ్వాలని అలాంటి వారి బాధ్యతలు మేము చూస్తామని పేర్కొన్నారు.

**షీ టీమ్ సీఐ శ్రీలత మాట్లాడుతూ..** సోషల్ మీడియాను ప్రజా ప్రయోజనానికి మాత్రమే ఉపయోగించాలని అన్నారు. అపరిచితులతో ఎలాంటి వివరాలు పంచుకోవద్దని బాలికలకు సూచించారు. సోషల్ మీడియా కీ విద్యార్థులు దూరం గా ఉండాలి అని అన్నారు అనంతరం ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విటమిన్ గార్డెన్ ను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. మొక్కల పెంపకం బాగుందని ఉపాధ్యాయులను విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్యశాఖ ప్రోగ్రాం ఆఫీసర్ సనా, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, డి డబ్ల్యు ఓ సరస్వతి, సిడిపిఓ నర్సింగ్వారాణి, డి ఎం హెచ్ ఓ, ఎంపీడీవో దమ్మని రాము, తహసిల్దార్ అంబాటి రజిత, యం ఇ ఓ ప్రభాకర్ రావు, డాక్టర్ శ్వేత, ఐకెపి ఎపిఎం కుమార్,ఐ సి డి ఎస్ సూపర్వైజర్ సుధారాణి, అంగన్వాడీ, టీచర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు

# కొండగట్టు అంజన్నా....
# సల్లగా చూడు....

శ్రీ స్వామివారికి సుప్రభాత సేవలు ప్రారంభం
కార్తిక మొక్కులకు తరలివచ్చిన భక్తజనం







**మల్యాల, ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం మంగళవారం భక్తుల రద్దీ తో పులకరించి పోయింది, కార్తీక మాసం కావడంతో శుభప్రదమైన మంగళవారం శ్రీ స్వామివారిని దర్శించుకుంటే అన్ని శుభలే జరుగుతాయన్న నమ్మకంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నలుమూలలే కాకుండా వరంగల్, హైదరాబాద్, ఆదిలాబాద్ జిల్లాల నుండి వేల సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు, చలి తీవ్రత పెరగడంతో ఉదయం తొమ్మిది తర్వాత నుంచి రద్దీ పెరిగి,రాత్రి వరకు కూడా శ్రీ స్వామివారి దర్శనానికి భక్తులు బారులు తీరారు, మామూలు రోజుల్లోనే శ్రీ స్వామివారి దర్శనానికి వేల సంఖ్యలో భక్తులు వచ్చి దర్శించుకుంటారు, కార్తీక మాసం చివరివారం దగ్గర పడుతున్నందున కొండగట్టు అంజన్న దర్శించుకునేందుకు సోదర బంధాల నుండి పెద్ద సంఖ్యలో తమ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ స్వామి వారిని దర్శించు కున్నారు,

**శ్రీస్వామి వారికి సుప్రభాత సేవలు ప్రారంభ**

కాగా,,కొండగట్టు ఆలయంలో ప్రస్తుతం కొనసాగుతున్న ఆర్జిత సేవలతో పాటు నూతనంగా ప్రవేశ పెట్టిన సుప్రభాత సేవ ను మంగళ వారం సూచనప్రాయంగా ప్రారం భించారు, ఈ సందర్భంగా ఉదయం 5:30 గంటలకు నూతనంగా ప్రవేశపెట్టిన బాధ్యత సేవలో భాగంగా మొదటిగా సుప్రభాత సేవల కార్యక్రమాన్ని ప్రారంభించగా 12 మంది భక్తులు ఆర్జిత సేవ టికెట్లు తీసుకొని పాల్గొన్నారు , ఈ సందర్భంగా భక్తులకు ఒక టికెట్ పై ఒక కండువా, రెండు కనుములు ,అభిషేకం ,లడ్డు ప్రసాదం అందజేశారు, ఇదిలా ఉండగా,ఈనెల 15 నుండి పూర్తిస్థాయిలో ఈ సేవలను అమలు చేయడం గాను సాధ్యాసాధ్యులపై మంగళవారం సేవలను నిర్వహించినట్లు ఆలయ ఈవో శ్రీకాంత్ తెలిపారు,

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణ శివారులోని సిసి క్యాంపు కెనాల్ వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో హెల్త్ ఎడ్యుకేటర్ గా పని చేస్తున్న పంజాల ప్రతాప్ గౌడ్ తన వాహనం పై హన్మకొండకు వెళుతుండగా కెసి క్యాంపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకొని వచ్చి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం హన్మకొండ ఆసుపత్రికి తరలించారు. కాగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# చొప్పదండి వార్త



## వైకుంఠ దామంలో హైమాస్ట్ లైట్లు ప్రారంభం

మల్యాల, ప్రభాత వార్త



మల్యాల మండల కేంద్రం లోని వైకుంఠ దామంలో చొప్పదండి ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం మంజూరు చేసిన హైమాస్స్ లైట్లను మంగళ వారం సాయంత్రం గ్రామ పంచాయతీ ఈఓ సంగెం శ్రీకాంత్ ప్రారం భించారు, ఈ కార్యక్రమంలో యువ జన కాంగ్రెస్ అధ్యక్షులు శణిగారం తిరుపతి, కొక్కుల రాజు, నరేష్, మహాబూబ్, మల్లేష్ పాల్గొన్నారు,

## విద్యార్థులందరూ ధ్యాన్యాన్ని అలవర్చుకోవాలి

-- కమిషనర్ సమ్మయ్య



**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** ప్రతి ఒక్క విద్యార్థి ధ్యాన్యాన్ని అలవర్చుకోవాలని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో పిరమిడ్ సంస్థ ధ్యాన గురువు పత్రీజీ జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థి ధ్యాన మహా యజ్ఞం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు వివిధ కారణాలతో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని, ఈ నేపథ్యంలో వారు విద్యను స్వీకరించడంలో అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. బాల్యం నుండే వారికి సహనం, ఆలోచన ఉండేలా పెద్దవారు, ఉపాధ్యాయులు బోధించాల్సిన అవసరం ఉందని అన్నారు. యాంత్రిక యుగంలో విద్యార్థులకు కంప్యూటర్ విద్య లభిస్తుంది గాని మనసుకు సంబంధించిన జ్ఞానాన్ని చెప్పడం జరగడం లేదన్నారు. ప్రతి ఒక్కరూ ఏకాగ్రత, ధ్యానం పట్ల అవగాహన కలిగి ఉండి వాటిని అనుసరిస్తే ఎన్ని అవరోధాలు ఎదురైనా విద్యార్థులు ముందుకెళ్తారని అన్నారు. తప్పనిసరిగా ప్రతి విద్యార్థి ఏకాగ్రత, ధ్యానం అనుసరించాలన్నారు. అనంతరం రిటైర్డ్ ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ ధ్యానం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని, శ్వాసపై ధ్యానం పెడితే అనేక రుగ్మతలు లేకుండా ఉంటాయని అన్నారు. ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ ఏకాగ్రత వల్ల పిల్లలు అనేక ప్రయోజనాలు పొందుతారని అన్నారు. విద్యార్థి ధ్యాన మహా యజ్ఞం కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల, కళాశాలల విద్యార్థులు హాజరై ధ్యానం నిర్వహించారు. అనంతరం పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ సంస్థ ధ్యాన గురువు చింత అనిల్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాయిత రాములు, కామని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమన్వయ కమిటి ఎన్నిక



**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామ రైతు సమన్వయ కమిటిని మంగళవారం రైతులంతా సమావేశమై ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షునిగా జున్నుతుల సంపత్ రెడ్డి, సభ్యులుగా కామిడి వెంకట్ రెడ్డి, పోతరవేన శ్రీనివాస్, తాటికంటి తిరుపతి, ముద్దం తిరుపతి, చింతల సమ్మిరెడ్డి, శీలం లింగారెడ్డి, సింగిరెడ్డి జగ్గారెడ్డి, జున్నుతుల తిరుపతి రెడ్డి, వంగల కోమల్ రెడ్డి, వంగల వెంకటరెడ్డి, గూటం సమ్మిరెడ్డి తో పాటు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

# ఉన్నత విద్యకు ఊపిరి పోసిన మహనీయుడు మోలానా అబుల్ కలాం ఆజాద్

## ప్రధానోపాధ్యాయుడు వికుర్తి లక్ష్మీనారాయణ

వేములవాడ టౌన్, ప్రభాతవార్త

భారత స్వాతంత్ర్య సమరయోధుడు. దేశ మొదటి విద్యామంత్రి మోలానా అబుల్ కలాం ఆజాద్ 137 వ, జయంతి సందర్భంగా వేములవాడ న్యూ అర్బన్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు మోలానా చిత్రపటానికి పూలమాలలు నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వికుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ఎందరో సమరయోధులు బ్రిటిష్ పాలకులపై వీరోచితంగా పోరాడారని, అలాంటి సమరయోధులలో మోలానా అబుల్ కలాం ఆజాద్ కూడా ఒకరిని, ఆయన కేవలం స్వాతంత్ర సమరయోధుడే గాక స్వాతంత్ర్య అనంతరం మొట్టమొదటి కేంద్ర విద్యా శాఖ మంత్రిగా దేశానికి 11 సంవత్సరాలు తాను చనిపోయేంతవరకు సేవలందించారని అన్నారు. విద్యాశాఖ కోసం ఆజాద్ చేసిన సేవలకు కృతజ్ఞతగా గౌరవార్థం ఆయన జన్మదిన జాతీయ విద్యా దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలిపారుదేశంలో విద్యా రంగానికి



మోలానా చేసిన కృషి నేటి యువతకు ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# స్కూల్ వాహనాల్లో పరిమితికి మించి పిల్లలను తరలిస్తే కేసులు

## జిల్లా ఎం వి ఐ వంశీధర్

## వాహనాల తనిఖీ చేపట్టిన ఎంవిఐ

వేములవాడ టౌన్, ప్రభాతవార్త

స్కూల్ వాహనాల్లో పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తే, అట్టి వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేస్తామని రాజన్న సిరిసిల్ల జిల్లా మోటార్ వాహన తనిఖీ అధికారి వంశీధర్ అన్నారు. సోమవారం వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్ ప్రాంతంలో జిల్లా మోటార్ వాహన తనిఖీ అధికారి వంశీధర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వాహనాలను తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పన్నులు చెల్లించని, ఫిట్నెస్ లేని, ఓవర్ లోడ్ ఉన్న వాహనాలను గుర్తించి జరిమానా విధించారు. ఈ సందర్భంగా వంశీధర్ మాట్లాడుతూ జిల్లాలో వాహన తనిఖీలు నిరంతరం



సాగుతాయని, పన్నులు చెల్లించకుండా, ఫిట్నెస్ లేకుండా రహదారులపైకి వస్తే వాహనాలను సీజ్ చేయడంతోపాటు భారీ జరిమానా తప్పదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ ఎఎంవిఐ పృధ్విరాజ్ వర్మ, కానిస్టేబుల్స్ సౌమ్య, రమ్య, ప్రశాంత్ పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు కళ్యాణి ఎంపిక

కోనరావుపేటరూరల్,ప్రభాత వార్త:




కరీంనగర్ జిల్లా స్థాయి గర్రెపల్లి (పెద్దపల్లి) లో జరిగిన వాలీబాల్ పోటీల్లో అండరు14 విభాగంలో కళ్యాణి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు జిల్లా పాఠశాల క్రీడలా సెక్రటరీ నర్రా శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని నిజామా బాద్ గ్రామానికి చెందిన కళ్యాణి త్వరలో రాష్ట్రస్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటుందని పాఠశాల పీడీ అజయ్ కుమార్ తెలిపారు. కళ్యాణి ఎంపిక పట్ల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సాబోద్దీన్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, యువత అభినందనలు తెలిపారు.

# వేములవాడలో పగలే వెలుగుతున్న హైమాస్ట్ లైట్లు

## పట్టించుకోని అధికారులు

వేములవాడ టౌన్,ప్రభాతవార్త



రాత్రివేళ వెలగాల్సిన విద్యుత్ దీపాలు పగలంతా వెలుగుతున్నాయి. వేములవాడ పట్టణంలోని జాతర గ్రౌండ్ ప్రాంతంలో టీటీడీ ధర్మశాలల ఆవరణలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్ల నిర్వహణలో అలసత్వం కారణంగా రేయిం బవళ్లు తేడా లేకుండా వెలుగుతూనే ఉన్నాయి. దీంతో విద్యుత్ వృథా అవుతోంది. అవసరమైన ప్రాంతాల్లో విద్యుత్తు లైట్లు లేకపోగా ఉన్నచోట మాత్రం 24 గంటలు వెలుగుతూనే ఉండడం పట్ల ప్రజలు ఆగ్రహం చేస్తున్నారు.

# ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

చందుర్థి: నవంబర్ 11 ప్రభాతవార్త



చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక పాఠశాలలో జాతీయ విద్యా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. భారత మొదటి విద్యాశాఖ మంత్రి మోలనా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మోలానా చిత్ర పటానికి విద్యార్థులు ఉపాధ్యాయులు పూలమాళలు వేసి నివాళులు అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముఖేష్ మాట్లాడుతూ విద్య మాత్రమే సమాజాన్ని మారుస్తుందని, దేశాన్ని అభివృద్ధి చేస్తుందని అన్నారు. భారతదేశ తొలి విద్యా మంత్రిగా విశిష్ట సేవలందించిన గొప్ప నాయకుడు ఆజాద్ అని స్వాతంత్ర్య సమరయోధుడుగా భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని విద్యావేత్తగా, జర్నలిస్టు గొప్ప ఆలోచనాపరుడిగా ఉన్నారని గుర్తు చేశారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో ఆయన పాత్ర కీలకమైనదని మహాత్మా గాంధీ సిద్ధాంతాలకు అనుగుణంగా పథకాన్ని రూపొందించి అనుసరించి జాతీయ ఏకతకు ఆయన జీవితాంతం కృషి చేశారని అన్నారు స్వాతంత్రం అనంతరం భారతదేశానికి తొలి విద్యా మంత్రిగా 1947 నుండి1958 వరకు పనిచేసినారు అజాద్ విద్య అందరికీ చేరాలనే మహోన్నత లక్ష ్యంతో అనేక ప్రభావవంతమైన చర్యలు చేపట్టారు ఉచిత ప్రాథమిక విద్యకు ప్రాధాన్యం ఇచ్చారు ఐఐటి లు, యూజీసీ, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ విస్తరణ వంటి ప్రధాన విద్యాసంస్థల స్థాపనకు దోహదం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల పద్మ, నాతరి నాగమణి, చింతల హరిష్మా, మ్యాదరి నవ్య, వంగ మాధవి విద్యార్థులు పాల్గొన్నారు.




# కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో సైకిళ్ల పంపిణీ

## బిజెపి మండల అధ్యక్షులు విజేందర్

చందుర్తి అక్టోబర్ 11 ప్రభాతవార్త



కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేయడం జరుగుతుందని, కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేయాలన్న కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంకల్పం గొప్పదని బిజెపి చందుర్తి మండల శాఖ అధ్యక్షులు మోకిలే విజేందర్ అన్నారు. చందుర్తి మండలం మర్రిగడ్డ, లింగంపేట గ్రామాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మంత్రి బండి సంజయ్ అందజేసిన సైకిళ్ల ను మంగళవారం పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ సైకిళ్ల ను అందజేయాలని ముందుకు రావడం మంచి కార్యక్రమం అన్నారు, కరీంనగర్ పార్లమెంటు పరిధిలో 20,000 వేల సైకిళ్ల ను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే పదవ తరగతి విద్యార్థులకు కూడా బండి సంజయ్ పరీక్ష ఫీజులు చెల్లించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వినయ్ కుమార్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్ నాయకులు చిర్రం తిరుపతి, రాకేష్,ఏంజల శ్రీనివాస్, జలంధర్ , శ్రీనివాస్, వెంకటేష్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

## మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య

కోనరావుపేట ప్రభాతవార్త



కొనుగోలు కేంద్రాల్లో దాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని మార్కెట్ చైర్మన్ కచ్చకాయలు ఎల్లయ్య అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని ఐకెపి ప్యాక్స్ కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలనీ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడలని అన్నారురైస్ మిల్లర్లు వడ్ల లోడ్ల లారీ వ్యాన్లను వెంటనే అన్లోడ్ చేయాలన్నారు రైతులు అధైర్య పడవద్దని తేమశాతం ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేస్తామన్నారు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో కళ్ళం లోని వడ్లను తూకం వేసి బస్తాలను వెంటనే తరలిస్తాం అన్నారు ఈ కార్యక్రమంలో ఏపీఎం సరస్వతి డైరెక్టర్లు మందల లింబయ్య , మ్యాకల ప్రభాకర్ రెడ్డి , ససాల మల్లారెడ్డి సీసీ రామచంద్రం మాజీ ఎంపిటిసి దేవరకొండ నరసింహ చారి, తదితరులు పాల్గొన్నారు

# కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన డీఆర్డీఓ

రుద్రంగి ప్రభాత వార్త:

ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని, తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని డీఆర్డీఓ శేషాద్రిఅధికారులకు సూచించారు. రుద్రంగి మండల కేంద్రంలోని సొసైటీ, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యంకొనుగోలు కేంద్రాలను డీఆర్డీఓ శేషాద్రి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర పొందాలని సూచించారు. రైతుల ధాన్యం వివరాలు అడిగి తెలుసుకున్నారు. గన్నీ సంచులు,లారీల కొరత లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఎప్పటికప్పుడు వరిధాన్యమును మ్యాచర్ను పరిశీలించి ధాన్యం



సేకరణలో రైతులకు ఎలాంటిఇబ్బందులు గురి చేయవద్దన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలేమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నటరాజ్,ఎఓ ప్రియదర్శిని, ఎఈఓ వెంకట్, ఏపీఎం రాజు, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత, కార్యదర్శి రాందాస్, డీసీఎంఎస్ ఇంచార్జ్ గడ్డం స్వామిలతో పాటు రైతులు పాల్గొన్నారు.

# ఎలాంటి కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు

**ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు చింతపండు సంపత్**
**సబ్బితంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**

పెద్దపల్లి, ప్రభాతవార్త: ఎలాంటి కోతలు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేపడుతుందని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు చింతపండు సంపత్ అన్నారు. పెద్దపల్లి మండలంలోని సబ్బితంలో అప్పన్నపేట వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో రైతులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేశామని, నిర్ణయించిన తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కాంట వేసి మిల్లులకు పంపించటం జరుగుతుందని అన్నారు. రైతులు తెచ్చిన ధాన్యపు వివరాలు కొనుగోలు కేంద్రంలో నమోదు చేసుకొని ఆరబెట్టాలని సూచించారు. సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ధాన్యం విక్రయించి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ఏ గ్రేడుకు రూ.2,389లు, కామన్ రకానికి రూ. 2369లు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో



మాజీ సర్పంచ్‌లు చంద శంకర్, చుంచు సదయ్య, సహకార సంఘం డైరెక్టర్లు గండు వెంకన్న, కొత్త వెంకటమ్మ, మాజీ డైరెక్టర్ మాదాసు రాజయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి ప్రసాద్, సహకార సంఘం కార్యదర్శి గడ్డి తిరుపతి, కాసర్ల సతీష్, సెంటర్ నిర్వాహకులు చుంచు కిష్టయ్య, మాజీ ఉప సర్పంచ్ మాదాసు శ్రీనివాస్, చుంచు రాములు తదితరులున్నారు.

# ఉగ్రవాదం మెడలు వంచి భూస్థాపితం చేస్తాం

**రామగుండం బిజెపి మహిళా నేత కందుల సంధ్యారాణి**
**ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్‌లో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఉగ్రవాదం మెడలు వంచి భూస్థాపితం చేస్తామని రామగుండం బిజెపి ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి అన్నారు. ఢిల్లీ బాంబ్ బ్లాస్టింగ్ ఘటన నేపథ్యంలో తీవ్రస్థాయిలో మంగళవారం సాయంత్రం ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్ చౌరస్తాలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో ఉగ్రవాద దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారణకాండతో, బాంబు దాడులతో, అల్లర్లతో దేశ అభివృద్ధిని అడ్డుకోలేరు అని అన్నారు. ముష్కరుల ప్రతి కుట్రను మోడీ ప్రభుత్వం తిప్పి కొడుతుందని అన్నారు. దాడులతో దేశ స్థైర్యాన్ని దెబ్బతీయలేరు అని అన్నారు. పిరికిపంద చర్యలు చేపడుతూ అల్లర్లకు ఆజ్యం పోస్తూ, దేశంలో శాంతి భద్రతలకు విఘాతం కల్పించే విధంగా చేస్తున్న ఉగ్రమూకల భరతం శాశ్వతంగా పట్టే రోజులు దగ్గర పడుతున్నాయని అన్నారు. ఢిల్లీ బాంబు దాడి దిగ్భ్రాంతిని కలిగిస్తున్నది అని ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు అలాగే సంఘటనలో గాయపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలి అని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాండ్ల ధర్మపురి, ఎన్టిపిసి మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ కుమార్, ఇదునూరి చిరంజీవి, చిలువేరు అంజి, లింగరాజు, ఈదునూరి శ్రీకాంత్, సాహూ సంతోష్, కాంతాల సంతోష్ రెడ్డి, గోలివాడ శ్రీకాంత్, శివ ఒర్సు, రమేష్, సాయి, కందుకూరి సతీష్, వెంకటేష్, సంపత్, జి.శ్రీధర్, మిట్టపల్లి రవి గౌడ్, మేకల నారాయణ, మంథని శివకుమార్, పల్లికొండ తిరుపతి, రాకేష్, సంతోష్, నల్లి నరేష్, ఈదునూరి శంకర్, పల్లికొండ నర్సింగ్, మేకల సదానందం, తోట రవి, మండపల్లి శ్రీకాంత్, కుందారపు నరేష్ తదితరులున్నారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేత

జూలపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలో నిర్వహించిన గోవిజ్ఞాన పరీక్షల్లో జూలపల్లి బాలికల పాఠశాలలో గుమ్మడి హారిక జిల్లా టాపర్ గా నిలిచింది. పెద్దపల్లి జిల్లాలోని వివిధ పాఠశాలల్లో 8,000 మంది విద్యార్థులు రాయగా జిల్లా స్థాయికి 250 మంది ఎంపికయ్యారు. అందులో రాష్ట్రస్థాయికి 90 మంది ఎంపిక య్యారు. మన జిల్లా నుంచి 74 మంది హాజరయ్యారు. అందులో జూలపల్లి మండలం బాలికల పాఠశాల విద్యార్థిని గుమ్మడి హారిక జిల్లా కన్సలేషన్ బహుమతి లభించింది. గుమ్మడి హారిక జిల్లా టాపర్ కన్సలేషన్ బహుమతిని కరీంనగర్ గో సేవ విభాగ ప్రముఖ మంద మల్లేశం, పెద్దపల్లి జిల్లా గోసేవ కన్వీనర్ దాడి ఐలయ్య, జూలపల్లి ఉప్పల శ్రీకాంత్ అందజేశారు. అలాగే నిశాంత్, ఎం.డి. మహీన్, కంపల్లి సమత, సహస్ర, తెలుకుంట పాఠశాలకు చెందిన తీగల మధుప్రియ, గుడిపల్లి శాన్వి శ్రీ కి ప్రశంస పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సరస్వతి, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బాంబు పేలుళ్ల నేపథ్యంలో అలర్ట్

**కమీషనరేట్ పరిధిలో బాంబు స్క్వాడ్**
**జాగిలాలతో విస్తృత తనిఖీలు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఎర్రకోట సమీపంలో జరిగిన బాంబు పేలుళ్ల నేపథ్యంలో రామగుండం సిపి అంబర్ కిషోర్ ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల పోలీసులు అలర్ట్ అయ్యారు. గోదావరిఖని, రామగుండం, పెద్దపల్లి, మంచిర్యాల, బెల్లంపల్లి, లక్షెట్టిపేట, అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసుల నేతృత్వంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. రద్దీగా ఉండే ప్రాంతాలలో పోలీసులు బాంబు స్క్వాడ్, జాగిలాలతో తనిఖీలు చేవారు. నాకబందీ నిర్వహించి వాహనాల తనిఖీలు చేపట్టారు. జనసంచారం ఎక్కువగా ఉండే ఏరియాలలో పోలీసులు అడుగడుగునా సోదలు జరిపారు. బస్టాండ్, రైల్వే స్టేషన్, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, అదేవిధంగా ప్రధాన చౌరస్తాలతో పాటు వివిధ ప్రాంతాలలో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. అదేవిధంగా నిత్యం రద్దీగా ఉండే దుకాణ సముదాయాల ప్రాంతాల్లో నిలిచి ఉన్న వాహనాలను బాంబు స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. అనుమానం వచ్చిన వస్తువులను జాగిలాలతో సోదాలు చేశారు. ఈ తనిఖీలలో డీసీపీ, ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు, బాంబు స్క్వాడ్, జాగిలాల బృందం పాల్గొన్నారు.

# మంథని వార్త

## రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఇద్దరు విద్యార్థులు ఎంపిక

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎస్జీఎఫ్ రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికయ్యారు. అండర్17 విభాగంలో టి.మోక్షి ల్ (ఫ్రీ స్టైల్), శశికుమార్ (బ్యాక్ స్ట్రోక్) ఎంపికయ్యారు. వికారాబాద్ స్విమ్మింగ్ అకాడమీలో ఈ నెల 13 నుంచి 15 వరకు జరుగనున్న రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలలో వీరు పాల్గొంటారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.పద్మాదేవి, పిడి.వెంకటేష్, ఉపాధ్యాయులు అభినందించారు.

## నేడు గోదావరి మహా హారతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనిలోని గోదావరి నది తీరాన నేడు గోదావరి మహా హారతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు గోదావరి మహా హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకట రమణ తెలిపారు. గోదావరి నది తీరాన మహా హారతికి సంబంధించిన ఏర్పాట్లను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గోదావరి తీరాన రెండు వేదికలు వేయనున్నట్టు, సభా వేదికతోపాటు, హారతి వేదిక కూడా ఉంటుందన్నారు. గోదావరి నదీమాతల్లికి వేద పండితులచే నక్షత్ర హారతి, కుంభ హారతి, కర్పూర హారతి, ధూపహారతి ఇవ్వనున్నామని తెలియజేశారు. గుమ్మడి లావణ్య కళాబృందం భరతనాట్యం నృత్య ప్రదర్శనలు ఉంటాయని చెప్పారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాటిపల్లి వెంకన్న, గుండా మంజుల, అంశాల వీరేశం, గుండా రమేష్, శ్రావణ్ గౌడ్ తదితరులున్నారు.

## కిలవనపర్తి లో విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు

జూలపల్లి, ప్రభాతవార్త:

12న కిలవనపర్తి విద్యుత్ సబ్స్టేషన్లోని అదనపు సహాయక ఇంజినీరింగ్ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు ఏర్పర్చినట్లు విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ తెలిపారు. ఈ సదస్సుకు ధర్మారం, జూలపల్లి మండలం నుండి ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చడం, ఓల్టేజ్ హెచ్చుతగ్గులు, సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడు క్రమబద్ధీకరణ, సర్వీస్ పేరు మార్పు వాడదానికి కన్నా హెచ్ మొత్తంలో గల బిల్లులు, కేటగిరి మార్పు, సర్వీసు రద్దు మొదలగు వాటికి సంబంధించి, విద్యుత్ వినియోగదారులు రాతపూర్వకంగా తమ ఫిర్యాదును అందించవచ్చునని తెలిపారు. ఈ ఫిర్యాదులు ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు స్వీకరించబడతాయని అన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వేణుగోపాల చారి చైర్మన్ తెలిపారు.

## ఘనంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు

ధర్మపురి, ప్రభాతవార్త.



భారతదేశ మొదటి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ విద్యా దినోత్సవ వేడుకల్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ధర్మపురి పట్టణంలోని ప్రభుత్వ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో నిర్వహించిన ఇట్టి ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంతా కుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చిన అనంతరం బాలికల విద్యను ప్రోత్సహించడం, 14 ఏళ్ల లోపు పిల్లలందరికీ ఉచిత విద్యను అందించే విషయంలో ఆజాద్ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ రాం నర్సింహారెడ్డి, ఎస్సై ఉదయ్ కుమార్ ,ఎంఈఓ సీతాలక్ష్మి కృ.పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, పాఠశాల ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గోదావరి నది హారతి

ధర్మపురి. ప్రభాతవార్త



కార్తీక మాసం సందర్భంగా స్థానిక శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి గోదావరి నది హారతి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. సాయంత్రం వేళలో దేవస్థానం నుండి అర్చకులు,అధికారులు,స్థానిక భక్తులు మంగళ వాయిద్యాలతో గోదావరి నది వద్దకు వెళ్లారు. అనంతరం గోదావరి తీరాన అర్చకులు,వేద పండితులు గోదావరి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోదావరి నదికి హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి భక్తులు గోదావరి నదిలో దీపాలను వదిలారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా న్యాయమూర్తి రత్న పద్మావతి,అడిషనల్ జిల్లా న్యాయమూర్తి వెంకట మల్లిక్ సుబ్రహ్మణ్య శర్మ,దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్,పాలకమండలి సభ్యులు రాపర్తి సాయికిరణ్, స్తంభంకాడి గణేష్,శారద మహిళా మండలి సభ్యులు, వాసవి మహిళా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 14 న దివ్యాంగుల రుణాలకై మౌలిక పరీక్షలు

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలానికి వివిధ గ్రామాలకు చెందిన 2025 26 ఆర్థిక సంవత్సరాని దివ్యాంగుల రుణాలపై దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం పెగడపల్లి నందు 14న ఉదయము 11 గంటలకు మౌఖిక పరీక్షలు నిర్వహిస్తామని ఎంపీడీవో ప్రేమ్ సాగర్ తెలిపారు. మౌఖిక పరీక్షకు హాజరగు దరఖాస్తుదారులందరూ మూడు సెట్ల సర్టిఫికెట్లను తీసుకొని రావాలన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఇంతకుముందు సర్టిఫికెట్లను సమర్పించిన వారు తీసుకురావాల్సిన అవసరం లేదన్నారు.

## ఈ నెల 16న సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంప్

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఈ నెల 16న గోదావరిఖనిలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంప్ నిర్వహించనున్నట్లు ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్ తెలిపారు. ఈ క్యాంపులో కార్డియాలజీ, న్యూరాలజీ, నెఫ్రాలజీ, యూ రాలజీ విభాగాలలో ఓమెగా ఆసుపత్రి నిపుణులు వైద్య సేవలు అందించనున్నారని తెలిపారు. ఆర్జీ 1, 2, 3, ఎఎల్పి మైన్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, సిపిఆర్ఎంఎస్ఇ, సిపిఆర్ఎంఎస్ఎన్ఇ కార్డు కలిగిన రిటైర్డు ఉద్యోగులు ఈ మెడికల్ క్యాంపును వినియోగించుకోవాలని తెలిపారు. ఈ నెల 12న నుంచి ఆసుపత్రిలో రిజిస్ట్రేషన్లు ప్రారంభమవుతాయని తెలిపారు.

## ఘనంగా పెద్దపల్లి జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గల సిరి ఫంక్షన్ హాల్లో జాతీయ యువజన ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్, జిల్లా యువజన, క్రీడా అధికారి ఎ.సురేష్ హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫోక్ డాన్స్, ఫోక్ సాంగ్స్, పెయింటింగ్, సైన్స్ మేళా, పోయెట్రీ, స్టోరీ రైటింగ్, ప్రకటనలకు సంబంధించిన అంశాలపై పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణయితలుగా జాతీయ యువజన అవార్డు గ్రహీతలు ఈదునూరి శంకర్, కొండ రవి యాదవ్, యువజన నాయకులు కన్నూరి ఆంజనేయులు వహించి పోటీలలో పాల్గొన్న వారిలో నుంచి మంచి ప్రతిభ కనబరిచిన వారిని విజేతలగా ప్రకటించారు. ఈ సందర్భంగా జాతీయ యువజన అవార్డు గ్రహీతలను సన్మానించడం జరిగింది. సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కల్పన, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రంగారెడ్డి, పే అండ్ అకౌంట్ ఆఫీసర్ ప్రభాకర్, ఎస్సీ కార్పొరేషన్ ఎఇఒ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన వారు రాష్ట్రస్థాయిలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పేట ప్రెసిడెంట్ డాక్టర్ వేల్పుల సురేందర్ వ్యాయామ ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రవేత్తల విత్తనోత్పత్తి క్షేత్రాల దినోత్సవం

జూలపల్లి,ప్రభాతవార్త:



నాణ్యమైన విత్తనంరైతన్నకు నేస్తం అనే నినాదంతో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ముగ్గురు రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించిన నాణ్యమైన విత్తనాన్ని వ్యవసాయ శాఖ ద్వారా ఇవ్వడం జరిగింది.ఇందులో భాగంగా మంగళవారం రోజున పెద్దపల్లి జిల్లా,జూలపల్లి మండలంలోని వాడకాపూర్ గ్రామంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం,కరీంనగర్, వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు రైతులు సాగు చేస్తున్న విత్తనోత్పత్తి క్షేత్రాలు ( కేఎన్ఎమ్ 12368) మీద క్షేత్ర సందర్శన,క్షేత్ర దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా వానకాలంలో రైతులకు పంపిణీ చేసిన నాణ్యమైన వరి విత్తనాలను పండిస్తున్న రైతుల నుండి ఆయా గ్రామాలలోని మిగతా రైతులందరూ కూడా ఈ విత్తనాన్ని తీసుకొని మంచి దిగుబడులు పొందాలని సూచించారు..ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం,కరీంనగర్,కోఆర్డినేటర్, శాస్త్రవేత్త,డాక్టర్. బి. హరిక్రిష్ణ, వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి డా. రామ్ ప్రసాద్,ప్రతి పరిశోధన స్థానం శాస్త్రవేత్త డా. జి. ప్రవీణ్,మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష,వ్యవసాయ విస్తరణ అధికారిని టి. రాకేష్, రైతులు పాల్గొన్నారు.

## అందెశ్రీ మృతికి కాంగ్రెస్ నివాళి

గోదావరి ఖని,ప్రభాత వార్త:

తెలంగాణ సాహిత్య లోకానికి కెరటం, తన పాటలతో ప్రజల హృదయాలను కదిలించిన దివంగత కవి, గాయకుడు అందెశ్రీ మరణం పట్ల గోదావరిఖనిలో కాంగ్రెస్ పార్టీ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసింది.కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం అధ్యక్షులు గట్ల రమేష్ ఆధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ .. ...పార్టీ శ్రేణులు స్థానిక ప్రధాన చౌరస్తాలో అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన బొంతల రాజేష్, గట్ల రమేష్ "అందెశ్రీ రాసిన ఖితెలంగాణ గీతంఖ ప్రజల్లో ఆత్మగౌరవ జ్యోతిని వెలిగించింది. ఆ గళం తెలంగాణ ఆవిర్భావానికి ప్రాణం పోసింది. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కళాకారులను, ప్రజల భావజాలాన్ని కాపాడుతుంది," అని పేర్కొన్నారు.అందెశ్రీ లేని లోటు తెలంగాణ సమాజంలోనే కాదు, యావత్ సాహిత్య లోకానికి కూడా తీరని లోటని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వారి



పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ పక్షాన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ధర్మపురి వార్త

## ఘనంగా యూనియన్ బ్యాంక్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 107వ వ్యవస్థాపక దినోత్సవాన్ని మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకు లో ఖాతాదారులతో కలిసి మంగళవారం బ్యాంకు సిబ్బంది కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ బ్రాంచ్‌ను అభివృద్ధి పథంలో ముందుకు నడుపుతున్న వినియోగదారులకు కృతజ్ఞతలు తెలిపారు .యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను 11 నవంబర్ 1919న ముంబైకు చెందిన సేఠ్ సీతారాం పొద్దార్ స్థాపించారన్నారు.ఖాతాదారుల శ్రేయస్సు ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ అవినాష్, ఫీల్డ్ ఆఫీసర్ ఆయుష్, క్యాషియర్ మనోజ్, క్లర్క్ లాస్య, ఖాతాదారులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

## కవి అందెశ్రీకి ఘన నివాళి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర గీతం 'జయజయహే తెలంగాణ' రచయిత అందెశ్రీ కి గొల్లపల్లి మండల కేంద్రంలో అభిమానుల ఆధ్వర్యం లో మంగళవారం సాయంత్రం అంబేడ్కర్ సర్కిల్ వద్ద కొవ్వొత్తుల తో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందెశ్రీ రాసిన 'మాయమైపోతున్నాడమ్మా.. మనిషన్న వాడు'... అనే గేయాన్ని డిగ్రీ పాఠ్యాంశంలో చేర్చారని అన్నారు. 'జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం'... తెలంగాణ మాతృగీతంతో పాటు అనేక గేయాలు రచించి తెలంగాణ ప్రజల హృదయాల్లో చిర స్థాయిగా నిలిచారన్నా రు.ఈ కార్యక్రమంలో కచ్చు కొమురయ్య , కొండ్ర తిరుపతి,ఆవుల సత్యం ,నరసాపురం రవీందర్, చౌటపెల్లి తిరుపతి,మారం రాజశేఖర్,అంకం భూమయ్య, కలకోట సత్యం,గంగాధర మధుసూదన్,బోనగిరి మల్లారెడ్డి, రత్నం, గంగాధర్, సంతోష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# కాలం కలిసి రాలే.. రైతులు ఆగమాయే

◆అనుకూలించని ఖరీఫ్ సీజన్
◆అతివృష్టితో దెబ్బతిన్న పంటలు
◆వారాల తరబడి కొనుగోలు కేంద్రాల్లోనే
◆భారంగా మారిన వ్యవసాయం

కోనరావుపేట ప్రభాతవార్త





అన్నదాతకు ఖరీఫ్ సాగు కలిసి రాలేదు. రైతన్నలకు గడ్డు రోజులు దాపురించాయి. అప్పుల కుంపటి నెత్తిమీద ఉన్నప్పటికీ ఈసారైనా రాత మారద.. అన్న ఆశతో ఏట అదృష్టాన్ని పరిష్కరించుకుంటూ వస్తున్న రైతన్నకు ఈసారి శోకమే మిగిలింది. ఖరీఫ్ పై ఎన్నో ఆశలు పెట్టుకుంటే వరుణుడు శీతకన్ను వేశాడు. గత రెండు నెలలుగా వర్షాలతో అతలాకుతలం చేసి పంటలన్నీ ముంపులు గురయ్యాయి. మిగిలిన కొద్దో గొప్ప పంటలు కోసి కొనుగోలు కేంద్రాలకు తరలిస్తే వారాల తరబడి నిరీక్షి ంచాల్సిన పరిస్థితి ఏర్పడింది.

### ◆తగ్గిన దిగుబడి.

ఆరుగాలం శ్రమించే అన్నదాతలకు కాలం కలిసి రాలేదు. ఈసారి అతివృష్టి రైతుల ఆశల నీళ్ల చల్లింది. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో పంటలు దెబ్బ తినడంతో దిగుబడులు సగానికి తగ్గాయి. పెట్టుబడులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అధిక వర్షాలతో తెగుళ్ళ ఆశించి మరింత నష్టం జరిగింది. దీంతో పంటను కాపాడుకోవడానికి పురుగుల మందులు పిచికారి చేయాల్సి రావడంతో సాగు ఖర్చులు తడిసి మోపెడయ్యాయి. ఒక్కో రైతు ఎకరానికి రూ.26 నుంచి రూ. 30వేల వరకు పెట్టుబడి పెట్టారు. అయితే వర్షాలతో పంటలు దెబ్బ తినడంతో దిగుబడులు సగానికి పడిపోయాయి, మాత్రమే దిగుబడి వచ్చిందని పలువురు రైతులు పేర్కొంటున్నారు. ఈసారి పెట్టుబడులు కూడా తిరిగి వచ్చేలా లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ◆టార్పాలిన్ కప్పుతో తేరుస్తూ..

ఎకరానికి 20 క్వింటాల్ గత రెండు నెలల నుంచి వర్షాలకు అతలకుతలమైన రైతన్న మిగిలిన పంటను కోసి మార్కెట్ కమిటీలకు తరలించగా వారాల తరబడి కొనుగోలు కేంద్రాల్లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఆరబెట్టగా వాతావరణంలో ప్రతిరోజు మార్పు కారణంగా అనుకోకుండా వాతావరణం మారడంతో తప్పత్రులు కప్పుతూ తెరుస్తూ ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. తేమశాతం రాక వడ్లు ఎండలేక తూకం వేయలేకపోతున్నారు. తద్వారా వారాల తరబడి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

### ◆దిగుబడి బాగా తగ్గింది..

రైతు ముదారి శ్రీనివాస్ ,కోనరావుపేట

గత సంవత్స రంలో పోలిస్తే దిగు బడ్ బాగా తగ్గింది. గత సంవత్సరం ఎకరాకు 25 నుంచి 28 క్వింటాళ్లు వచ్చింది. ఈసారి 18 నుంచి 21 క్వింటాళ్లు వచ్చింది. ఎకరానికి ఏడు, ఎనిమిది క్వింటాళ్ల ధాన్యం దిగుబడి తగ్గింది.

### ◆ భారీగా వ్యత్యాసం ఉంది..

రైతు జింక వెంకటి

వాతావరణం బాగా తగ్గింది. గత సంవత్సరం ఎకరాకు 28 క్వింటాళ్లు ధాన్యం వస్తే ఈ ఖరీఫ్ కు 20 క్వింటల్ మాత్రమే వచ్చింది దిగుబడి తగ్గింది వాతావరణం అనుకూలించాలే

# అబుల్ కలాం సేవలు మరువలేనివి

కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:



మొదటి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు మోలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవలు మరువలేనివని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మంగళవారం ఆయన జయంతి కార్యక్రమాన్ని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూవారి సేవలకు గుర్తుగా ఆయన జయంతిని జాతీయ విద్యా దినోత్సవంగా, మైనారిటీ సంక్షేమ దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఆధునిక విద్యావ్యవస్థకు పునాదివేశారన్నారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్,ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలు ఏర్పాటు చేయించారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే,మైనారిటీ సంక్షేమ అధికారిమైనారిటీ సంక్షేమ అధికారి, డీఆర్ఓ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామీణ నిరుద్యోగ యువత ఉపాధి

## శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



గ్రామీణ నిరుద్యోగ యువత ఉపాధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా యూనియన్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో రంగంపల్లిలో ఏర్పాటు చేసిన గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతీ, యువకులు స్వయం ఉపాధి సంస్థ ద్వారా వివిధ కోర్సులలో అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని పేద యువతకు ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణను అందించడం ద్వారా వారిని వ్యవస్థాపకులుగా, స్వయం ఉపాధి పొందేవారిగా తీర్చిదిద్దడమే ఈ సంస్థ లక్ష్యం అని తెలిపారు టైలరింగ్ ,మగ్గం వర్క్ మొదలగు వివిధ రంగాలలో నైపుణ్య శిక్షణను అందిస్తున్నామని ఆసక్తి ఉన్న యువకులు దీనిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ అపర్ణ రెడ్డి, రిసెట్ డైరెక్టర్ రాకేష్ ,లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# బలహీనత కాదు.. అది మానసిక ధైర్యానికి సంకేతం

## రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

తమ సమస్యలను నమ్మకంగా పంచుకోవడం, అవసరమైతే సహాయం కోరడం అనేది బలహీనత కాదు.. అది మానసిక ధైర్యానికి సంకేతమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ అన్నారు. పోలీసు సిబ్బందికి వ్యక్తిగత భద్రత, స్వీయ క్రమశిక్షణ, ప్రవర్తనా నియమావళిపై పట్ల వైద్య నిపుణుల సహాయంతో రామగుండం కమిషనరేట్‌లో మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా సిపి అంబర్ కిషోర్ హాజరై మాట్లాడారు. పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో శారీరక, మానసిక ఆరోగ్యం ఎంత ముఖ్యమో, ఒత్తిడి పరిస్థితుల్లో ప్రశాంతత, సహనం పాటించడం, సహచరుల మధ్య పరస్పర గౌరవం, ప్రజలతో మర్యాదపూర్వక వ్యవహారం వ్యవహరించాలన్నారు. పోలీసులు సమాజానికి ఆదర్శంగా నిలవాలంటే వ్యక్తిగత స్థాయిలో క్రమశిక్షణ, ప్రవర్తనా ప్రమాణాలు అత్యంత అవసరమని సూచించారు. ఒత్తిడి, నిరాశ, నిస్పృహలను ఎదుర్కొనే పద్ధతులు, ఆత్మహత్య ఆలోచనలు రాకుండా మానసిక బలాన్ని




పెంపొందించే మార్గదర్శకాలు సిబ్బంది మధ్య పరస్పర సహకారం కౌన్సిలింగ్ ప్రాముఖ్యత, సేవా స్ఫూర్తి, కుటుంబ సమతౌల్యం, వ్యక్తిగత సంతోషం మరింత మెరుగుపడుతుందని, స్వీయ క్రమశిక్షణ, ఆచరణలో సమన్వయం, వ్యక్తిగత జీవన్శైలి, కుటుంబ సమతుల్యత వంటి అంశాలపై నిపుణులు ప్రత్యేక సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ శ్రీనివాస్, ఎంవిఐ సంతోష్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి నాగేంద్ర గౌడ్, ఏఆర్ ఎసిపి ప్రతాప్, సైకాలజిస్ట్ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, ఆర్ఐ దామోదర్, శ్రీనివాస్, సిసి హరీష్, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# గురుకులాల్లో 100 శాతం ఉత్తీర్ణత

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

గురుకులాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా కృషి చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణంలో గొల్లపల్లి రోడ్డు లో తెలంగాణ మైనార్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల గర్ల్స్ జగిత్యాలలో ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి, మోలానా అబుల్ కలాం ఆజాద్ గారి 137 జయంతిని పురస్కరించుకుని మైనార్టీ వెల్ఫేర్ డే,నేషనల్ ఎడ్యుకేషన్ డే వేడుకలలో పాల్గొని,వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మెమెంటో అందజేసి,ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించి అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ గురుకుల విద్యార్థులు ప్రైవేట్ కి దీటుగా ఐఐటీ,నీట్ సీట్లు సాధిస్తూ వంద శాతం ఉత్తీర్ణత




సాధిస్తున్నారని కొనియాడారు.మోలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు నేటి యువతకు ఆదర్శం కావాలి అన్నారు.విద్య తో పాటే వికాసం ఉంటుందని ప్రతి మనిషి ఏమి సాధించాలి అనుకున్నా విద్య అనే ఆయుధం ఉంటేనే సాధ్యం అవుతుంది అన్నారు.మైనార్టీ గురుకులాల్లో 25 శాతం హిందూ విద్యార్థులు అవకాశం కల్పిస్తున్నారని,మనది సెక్యులర్ దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుచిత్ర, నాయకులు అబ్బుల్ ఖాదర్ ముజాహిద్ ఖాన్ జియా,ఖాజిం అలీ,షోయబ్ ఉల్ హక్,స్వామి రెడ్డి,ప్రభాత్ సింగ్ ఠాగూర్ యం ఏ ఆరిఫ్ ఫిరోజ్, జమీల్,సయ్యద్ గౌస్, ఫహీం,ఫుర్కాన్,అధ్యాపకులు,విద్యార్థులు,తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఫోరమ్ సేవా కేంద్రం లాగానే వినియోగదారులు ఉపయోగించుకోగలరు

బుగ్గారం ప్రభాతవార్త 11



ఎల్లవేళలా మా సిబ్బంది ప్రజా సేవలో ఉంటారునిజామాబాద్ సి.జి.ఆర్.ఎఫ్ 2 ఛైర్ పర్సన్ ఎరుకల నారాయ ధర్మపురి సబ్ డివిజన్ : తెలంగాణ రాష్ట్ర విద్యుత్ వినియోగ దారులు వారికున్న సమస్యల పరిష్కారానికైఫోరమ్ ను ఉపయోగించుకొని పిర్యాదులు చేయవచ్చునని విద్యుత్ వినియోగ దారుల సమస్యల పరిష్కార వేదిక 2 నిజామాబాద్ ఛైర్ పర్సన్ ఎరుకల నారాయణ వివరించారు. మంగళ వారం జగిత్యాల జిల్లా నేరేళ్ల సబ్ స్టేషన్ లో ఎ ఈ పూరెల్ల రాజశేఖర్ అధ్యక్షతధర్మపురి సబ్ డివిజన్ పరిధి విద్యుత్ వినియోగ దారులతో సదస్సు ఏర్పాటు చేశారు. ఇట్టి సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఫోరమ్ ఛైర్ పర్సన్ ఎరుకల నారాయణ మాట్లాడుతూ విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ వినియోగ దారుల సమస్యల పరిష్కార ఫోరమ్ నిజామాబాద్ కేంద్రంగా ఎనిమిది జిల్లాలకు పని చేయడం జరుగుతోందన్నారు. నిజామాబాద్, కామారెడ్డి, సిరిసిల్ల, జగిత్యాల, మంచిర్యాల, కోమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లోని ప్రతి విద్యుత్ వినియోగ దారులు టోల్ ఫ్రీ నంబర్ 1912 కి పిర్యాదు చేయవచ్చునని వివరించారు. ప్రజలకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయడమే లక్ష్యంగా ఈ ఫోరమ్ పనిచేస్తుందన్నారు విద్యుత్ శాఖ సిబ్బంది కూడా నిరంతరాయంగా సేవలందించేందుకు ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉంటున్నారని వివరించారు.ఎలాంటి సమస్య ఉన్నా నేరుగా ఒక ఫోన్ కాల్ ద్వారా పరిష్కరించుకునే మార్గం ఉందన్నారు. విద్యుత్ అధికారులు విధుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చేసినా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కొత్త ట్రాన్స్ ఫారం ల ఏర్పాటు, విద్యుత్ లైన్ ల ఏర్పాటు, నూతన కనెక్షన్ లు, వ్యవసాయ మోటార్ల కనెక్షన్ లు, ఇతరత్రా సేవలన్నీ ఆన్ లైన్ లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి పని ఆన్ లైన్ లో నమోదు అయిన తర్వాతనే ప్రక్రియ మొదలు అవుతుందన్నారు. రైతులు, విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని ఆయన కోరారు. మీ ప్రాంతంలో విద్యుత్ పరంగా ఎలాంటి సమస్య ఉన్నా మా దృష్టికి, మా అధికారుల దృష్టికి తేగానే అట్టి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నేరేళ్ల సబ్ స్టేషన్ ఆవరణలో ఎ.ఈ. పూరెల్ల రాజ శేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సు కు జగిత్యాల ఎస్.ఈ. బి.సుదర్శనం, సీనియర్ అకౌంట్ ఆఫీసర్ ఎసావ తిరుపతి, ఫోరమ్ ఫోర్త్ మెంబర్ మర్రిపెల్లి రాజా గౌడ్, ఎ.డి.ఈ. సింధూర శర్మ, నేరేళ్ల, ధర్మపురి, వెల్గటూర్, రాజారాం పల్లి ఎ.ఈ.లు పూరెల్ల రాజశేఖర్, రవి నాయక్, శ్రీనివాస్, సమ్మయ్య, సబ్ ఇంజనీర్లు రాజా గోపాల్, దయాకర్, హరీష్, మల్లేశం, సాయి కుమార్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ మోహి, లైన్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, శంకర్, లైన్ మ్యాన్ లు మూర్తి, రాజు, ఏఎల్ఎం లు రాజేష్, ప్రశాంత్, గిరీష్, గంగాధర్, రమేష్, అనిల్, రాజ్ కుమార్, అభిలాష్, తదితరు ఆఫీసర్లు రైతులు పాల్గొన్నారు

## కొనుగోళ్లు వేగవంతం చేయాలి

కొనరావుపేట ప్రభాతవార్త 11



గ్రామాల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేయాలని ట్రైనింగ్ డెప్యూటీ కలెక్టర్ నిఖిత అన్నారు. కోనరావుపేటమండలంలోని శివంగాలపల్లి కొనరావుపేట ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మంగళవారం పరిశీలించారు. కొనుగోళ్ల ప్రక్రియ ఎలా ఉందన్న విషయాన్ని అడిగితెలుసుకున్నారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. అలాగే గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అవంతరం. శివంగాలపల్లిలో జరిగిన గ్రామసభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీవో స్నిగ్ధ రెడ్డి ఏపీవో శ్రీనివాస్, స్వశక్తి సంఘాలు మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలి

చందుర్తి ఎస్సై రమేష్

చందుర్తి నవంబర్ 11 ప్రభాతవార్త



అసాంఘిక కార్యక్రమాలకు యువత దూరంగా ఉండాలని,శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కమ్యూనిటీ కాంటాక్టు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చందుర్తి ఎస్సై జిల్లెల రమేష్ అన్నారు, చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో మంగళవారం రాత్రి కమ్యూనిటీ కాంటాక్ట్ ( మీకోసం పోలీస్ ) కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ శాంతి భద్రతలు, సామాజిక సమస్యలు, సైబర్ నేరాల నేరాల నియంత్రణ కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, ముఖ్యంగా ఏపీకే యాప్ల ద్వారా జరిగే మోసాలకు ఎవరూ గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, తెలియని లింకులు క్లిక్ చేయడం, అనుమానాస్పద యాప్లను డౌన్లోడ్ చేయడం వలన వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ అకౌంట్ నంబర్లు మోసగాళ్లకు వెళ్లిపోతున్నాయన్నారు, ఫోన్ ద్వారా ఓటీపీ లు అడిగే వారు, బ్యాంకు ఉద్యోగులమని చెప్పే మోసగాళ్లపై నమ్మకం ఉంచవద్దని, ఏవైనా అనుమానాస్పద కాల్స్ లేదా యాప్ల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు,యువత గంజాయి, మత్తు పదార్థాలు, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు, ఇవి వ్యక్తిగత జీవితాన్ని, కుటుంబాన్ని, సమాజాన్ని దెబ్బతీసేలా చేస్తాయని హెచ్చరించారు. విద్య, ఉపాధి వైపు దృష్టి పెట్టి సక్రమమైన మార్గంలో ముందుకు సాగాలని కోరారు,గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సామాజిక సమస్యలను చొరవ తీసుకుని పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పకడ్బందీగా నాణ్యమైన ధాన్యం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

నాణ్యమైన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025 సంబంధించి 333 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి నవంబర్ 11 నాటికి 1140 మంది రైతుల నుంచి 18 కోట్ల 85 లక్షల రూపాయల విలువ గల 7890 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 7461 మెట్రిక్ టన్నులు రైస్ మిల్లులకు తరలించి, 470 మంది రైతులకు 3073 మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించి ఏడు కోట్ల 34 లక్షలు చెల్లించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకుని వస్తే వెంటనే కొనుగోలు చేస్తున్నామని, నాణ్యత ప్రమాణాలను పరీక్షించి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు 14 లక్షల 76 వేల గని బ్యాగులు పంపిణీ చేశామని , గోడౌన్ వద్ద మరో 22 లక్షల 53 వేల గని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని ఎక్కడ ఎటువంటి కొరత లేదని అన్నారు. ధాన్యం కొనుగోలు పట్ల రైతులు అనవసర ఆందోళనలకు గురి కావద్దని ప్రభుత్వం చివరి గింజ వరకు ప్రతి రైతు వద్ద నుంచి ధాన్యం సేకరించి మద్దతు ధరను ప్రభుత్వం చెల్లిస్తుందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ప్రతి విద్యార్థి సబ్జెక్ట్ నాలెడ్జ్ పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రతి విద్యార్థి సబ్జెక్ట్ నాలెడ్జ్ పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా అమలుపై కేజీబీవీ, ఆదర్శ పాఠశాలలు, టీఆర్ఐఈఎస్ హెడ్ మాస్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, కేజీబీవి, ఆదర్శ పాఠశాలలో 100 శాతం విద్యార్థులకు హాజరు ఎఫ్ఆర్ఎస్ ద్వారా నమోదు చేయాలని అన్నారు. ప్రతి వారం ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా కోర్సు టైం టేబుల్ ఫిక్స్ చేయాలని అన్నారు. పాఠశాలలో ఉన్న విద్యార్థుల రెగ్యులర్ ఫాలో అప్ చేయాలని, ప్రతి ఒక్కరూ రెగ్యులర్ లాగిన్ అవుతూ కోర్సు చేసేలా చూడాలని అన్నారు. కోర్సులు సంపూర్ణంగా చేసేలా అవసరమైన మేర నెట్ కనెక్షన్ అందుబాటులో పెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని వన్‌టౌన్ పరిధిలో విస్తృత తనిఖీలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: ఢిల్లీలో బాంబు



పేలుళ్ల నేపథ్యంలో గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు అలర్ట్ అయ్యారు. బాంబు స్క్వాడ్, జాగిలాలతో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. జనసంచారం ఎక్కువగా ఉండే ఏరియాలలో పోలీసులు అడుగడుగునా సోదాలు జరిపారు. పట్టణంలోని గోదావరిఖని బస్టాండ్, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, అదేవిధంగా ప్రధాన చౌరస్తా, లక్ష్మీ నగర్ బజార్, ఓల్డ్ అశోక్ థియేటర్ ఏరియాతోపాటు నగరంలోని వివిధ ప్రాంతాలలో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. ప్రతి ప్రాంతాన్ని క్షుణ్ణంగా సోదా చేశారు. అదేవిధంగా నిత్యం రద్దీగా ఉండే దుకాణ సముదాయాల ప్రాంతాల్లో నిలిచి ఉన్న వాహనాలను బాంబు స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. బస్టాండ్ ప్రాంతాన్ని బాంబు స్క్వాడ్ సిబ్బంది తనిఖీలు జరిపింది. అనుమానం వచ్చిన వస్తువులను, బ్యాగ్‌లను జాగిలాలతో సోదాలు చేశారు. ఈ తనిఖీలలో ఎస్ఐ రమేష్, భూమేష్, అనూషతోపాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌కి 11 వేల క్యూసెక్కుల వరద

గోదావరిఖని ,ప్రభాతవార్త:

శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు మంగళవారం సాయంత్రం 6 గంటల సమయంలో భారీగా వరద నీరు వచ్చి చేరింది. ప్రాజెక్టుకి మొత్తం 11,417 క్యూసెక్కుల వరద ప్రవాహం నమోదైంది. ఇదే మొత్తాన్ని అధికారులు విడుదల చేశారు. దీంతో ప్రాజెక్టుకి చెందిన రెండు గేట్లు తెరిచి 11,026 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు....ప్రాజెక్ట్ స్థితి ఇలా ఉంది: ... నీటిమట్టం: 148.00 మీటర్లు పూర్తి సామర్థ్యం: 20.1754 టీఎంసీలు ప్రస్తుత నీటిస్థాయి: 20.1754 టీఎంసీలే ఇన్‌ఫ్లో: 11,417 క్యూసెక్కులు అవుట్‌ఫ్లో: 11,417 క్యూసెక్కులే...వినియోగ వివరాలు: ... హెచ్ఎండబ్ల్యూఎస్: 270 క్యూసెక్కులు ఎన్టీపీసీ: 121 క్యూసెక్కులు గూడెం ,వేమనూర్, నంది ఎస్సారెస్పీ, కడెం నుంచి ప్రవాహం: నిల్ క్యాచ్‌మెంట్ నుంచి ప్రవాహం: 11,417 క్యూసెక్కులు తెరిచిన గేట్లు: 2 / 62...అధికారుల అప్రమత్తత: ... ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో నిండిన నేపథ్యంలో, వరద ప్రవాహాన్ని సమర్థవంతంగా నియంత్రించేందుకు అధికారులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. దిగువ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ఎన్‌టీపీసీ ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహం...

గోదావరిఖని,ప్రభాత వార్త:

ఎన్‌టీపీసీ ఉద్యోగుల సంపూర్ణ ఆరోగ్యం, వృత్తిపరమైన ఎదుగుదలకు తోడ్పాటునందిస్తూ, రామగుండం యూనిట్‌లోని ఉద్యోగుల అభివృద్ధి కేంద్రం చొరవతో కీలకమైన శిక్షణా కార్యక్రమం జరిగింది. నవంబర్ 10, 11, 2025 తేదీల్లో రెండు రోజుల పాటు ఒత్తిడి నిర్వహణ మరియు సానుకూల ఆలోచన అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు....

బ్రహ్మకుమారీస్ ఫ్యాకల్టీచే బోధన

...బ్రహ్మకుమారీస్ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రముఖ ఫ్యాకల్టీ – డా. బి.కె. ఉమారాణి, బి.కె. రజని, బి.కె. శోభ – ఈ సెషన్లను నిర్వహించి, ఉద్యోగులకు విలువైన మార్గదర్శనం చేశారు. వృత్తి జీవితంతో పాటు వ్యక్తిగత జీవితంలోనూ అంతర్గత ప్రశాంతతను, భావోద్వేగ స్థిరత్వాన్ని ఎలా సాధించాలో, సానుకూల దృక్పథాన్ని ఎలా పెంపొందించుకోవాలో వీరు వివరించారు.

## త్వరలో పూర్తి కానున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం

తాజా మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్


గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం రైల్వేస్టేషన్ ఏరియాలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి కావొచ్చిందని తాజా మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ తెలిపారు. మంగళవారం షాపింగ్ కాంప్లెక్స్ పైకప్పు (షెడ్) నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయి. ఈ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులలో భాగంగా గదుల నిర్మాణం పూర్తయ్యిందని, షెడ్ నిర్మాణం పనులు ప్రారంభం అయ్యాయని, ఈ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంతో స్థానిక చిన్న వ్యాపారులు, ప్రజలు హర్షిస్తున్నారని తెలిపారు. ఈ నిర్మాణంకు ప్రత్యేక శ్రద్ధతో సహకరిస్తున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌కు, ఇన్‌ఛార్జి కమిషనర్ అరుణశ్రీకి కృతజ్ఞతలు తెలిపారు. వీలైనంత త్వరితగతిన నిర్మించాలని, నాణ్యతను పాటించాలని కాంట్రాక్టర్‌ను కోరారు.

# ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వండి

ధర్మపురి అరవింద్ కి పి ఆర్ టి యు టి ఎస్ వినతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



2010కి ముందు నియామకం నియామకమైన ఉపాధ్యాయులు టెట్ అర్హత లేనందున గత సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 2010 కు ముందు నియామకమైన ఉపాధ్యాయులకు విద్య హక్కు చట్టంలోని సెక్షన్ 23 ను సవరిస్తూ టెట్ నుండి మినహాయింపునిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కి విన్నవించవలసిందిగా పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సెప్టెంబర్ 1 తేదీన సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఐదు సంవత్సరాల పైబడి ఉన్న ఉపాధ్యాయులకు మరియు ఐదు సంవత్సరాల లోపల సర్వీసు ఉన్న ఉపాధ్యాయులకు పదోన్నతి పొందాలంటే తప్పనిసరిగా టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ పాస్ కావాలని ఆదేశాలు జారీ చేశారు. విద్యా హక్కు చట్టం 2009 తేదీ 2382010 నుండి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం 2010 తర్వాత నియామకమైన ఉపాధ్యాయులందరూ టెట్ అర్హత కలిగి ఉన్నారు. 2010 కు ముందు నియామకమైన ఉపాధ్యాయులకు ఈ మినహాయింపు వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 40,000 మంది ఉపాధ్యాయులు, దేశవ్యాప్తంగా 25 లక్షల మంది ఉపాధ్యాయులకు న్యాయం జరుగుతుందని వారు అన్నారు.

# మార్కండేయ ఆలయంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి పూజలు

జీవన్ రెడ్డి కి ఘనంగా స్వాగతం

ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:






జగిత్యాల పట్టణంలోని మార్కండేయ దేవాలయంలో నూతన ఆలయ ఆంజనేయ స్వామి వారి విగ్రహా పున: ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి కీ ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు స్వామి వారి తీర్థ, ప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలు అందజేశారు.

# పిఆర్సి అమలుకు చర్యలు చేపట్టాలి

టి ఆర్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జూలై 2023 నుండి అమలు కావలసిన వేతన సవరణ ఇంతవరకు జరగకపోవడం శోచనీయమని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు వేతన సవరణ పిఆర్సి అమలుకు చర్యలు చేపట్టాలని టిఆర్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ కోరారు. తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ 80 వసంతాల అభ్యుదయోత్సవ విద్యా సదస్సు ఉపాధ్యాయులు తరలి రావాలని కోరుటకు జగిత్యాల పట్టణంలోని వివిధ పాఠశాలలను మంగళవారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న బడుగు బలహీన వర్గాల పిల్లల నాణ్యమైన విద్య అందించే క్రమంలో 80 వసంతాలు పూర్తి చేసుకున్న తొలి సంఘం అని తెలిపారు. ప్రస్తుతం ఉపాధ్యాయులను వేధిస్తున్న టెట్ సమస్య పరిష్కారం కొరకు సంఘం పక్షాన సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేసినట్టు తెలిపారు కేంద్ర ప్రభుత్వం ఎన్ సి టి ఈ నిబంధనలను మార్పు చేయుటకు అనుగుణంగా పార్లమెంట్లో చట్టం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన డిఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. స్థానికత ఆధారంగా ఉద్యోగుల విభజన జరగాల్సిన పరిస్థితిలో ప్రస్తుతం తీసుకొచ్చిన 190 జీవో లో కూడా రేష్నలేషన్ ఉత్తర్వుల మేరకే జరగాలన్న కారణంగా ఏ ఒక్క ఉపాధ్యాయునికి తాత్కాలిక డిప్యుటేషన్ వారి సొంత జిల్లాలో లభించే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ఆ నిబంధనం తొలగించి సొంత జిల్లాలో పనిచేసే అవకాశం ఉపాధ్యాయుల కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తుంగూరి సురేష్ రాష్ట్ర కార్యదర్శి నునావత్ అంబాజీ నాయక్ రాష్ట్ర నాయకులు భీమ పవన్ కుమార్ మండల నాయకులు సమియోద్దీన్, తిరుపతి ,రవీందర్ ,శేఖర్, ఫణిభూషణ్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇజ్రాయెల్ దేశం లో నిర్మాణ రంగ ఉద్యోగా అవకాశాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్పవర్ కంపెనీ లిమిటెడ్, తెలంగాణ ప్రభుత్వంలోని కార్మిక, ఉపాధి, శిక్షణ కర్మాగారాల శాఖకు చెందిన నమోదిత నియామక సంస్థ, తెలంగాణ రాష్ట్రానికి చెందిన అర్హత కలిగిన నైపుణ్యం గల అర్ధ నైపుణ్యం గల కార్మికుల కోసం ఒక పెద్ద విదేశీ నియామక డ్రైవ్లను నిర్వహిస్తోంది ప్రస్తుతం ఇజ్రాయెల్ నిర్మాణ రంగంలో గల జిప్సం వర్కర్స్, సిరామిక్ టైలింగ్, ప్లాస్టరింగ్ బ్లాక్ బిల్డర్స్ ఉద్యోగాల కోసం టామ్ కామ్ 2025 నవంబర్ 13న జగిత్యాలలో మున్సిపల్ పార్క్ ఎదురుగా గల శుభమస్తు కన్వెన్షన్ హాల్ లో ఎన్రోల్మెంట్ అవగాహన డ్రైవ్ నిర్వహిస్తోంది అప్లై చేయాలనుకునే అభ్యర్థులు తప్పనిసరిగా కనీసం ఎస్ ఎస్ సి ఉత్తీర్ణత కలిగి సంబంధిత విభాగంలో 3 సంవత్సరాల అనుభవం తోపాటు 2145 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని అర్హత, ఆసక్తి కలిగిన పురుష అభ్యర్థులు తమ పాస్పోర్టు విద్యార్హతల, అనుభవ ధ్రువపత్రాలతో హాజరవ్వాలని ఎంపికైన వారికి భారత రూపాయలలో నెలకు 1,62,000 జీతం ఉంటుందన్నారు టామ్ కామ్ నిర్వహించే అవగాహన డ్రైవ్ కు హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని జగిత్యాల జిల్లా ఉపాధి కల్పన అధికారి బి. సత్యమ్మ తెలిపారు.

# ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

నర్సింహులపేట నవంబర్ 11 ప్రభాతవార్త

డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో నర్సింహులపేట మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దామని కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై చెక్కును పంపించేసి అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ నిధులు అండగా ఉంటుందని డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రాజకీయంతో సంబంధం లేకుండా సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేయించడం పట్ల ఎమ్మెల్యేకు మండల ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాష్ట్ర ఉద్యమకారుల సంఘం వర్కింగ్ ప్రసిడెంట్‌గా నాగేశ్వరరావు

గార్ల, నవంబర్ 11, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంఘం వర్కింగ్ ప్రసిడెంట్‌గా గార్ల మండలానికి చెందిన మలిదశ ఉద్యమకారుడు భూక్య నాగేశ్వర్‌రావును రాష్ట్ర ఉద్యమకారుల సంఘం గౌరవ అధ్యక్షులు పిడమర్తి రవి ఎంపిక చేసినట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి 2001నుండి2014 వరకు ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించి ఎంతోమంది ఉద్యమకారులను విద్యార్థి ఉద్యమకారులను తీర్చిదిద్దితన ప్రాణం సైతం లెక్కచేయకుండా జైలుజీవితం గడిపినట్లు తెలిపారు. తనకు ఈ పదవి అప్పగించినందున పిడమర్తి రవికి మండల ఉద్యమకారుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

# రవిరాథోడ్‌పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

బయ్యారం, నవంబర్ 11, ప్రభాతవార్త:

బయ్యారం మండలానికి చెందిన అక్షయ్ రవిరాథోడ్‌పై ఎమ్మార్పిఎస్ నాయకులు చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకోవాలని తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వీసం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో అక్షయ్ రవిరాథోడ్ ఎక్కడ ఒకరి ప్రాథమిక హక్కులను భంగం కలిగించే విధంగా వ్యవహరించలేదని అన్నారు. కులాల అంతరాలను, సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకొనుటకు న్యాయ పోరాటం చేయాలని అలాంటి ఉద్యమాలకు తుడుందెబ్బ తప్పకుండా సహకరిస్తుందని అన్నారు. ప్రశ్నించే గొంతుక రవిరాథోడ్‌పై చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకోవాలని లేనియెడల గిరిజనుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు కోర్స నరేష్, బాలకృష్ణ, జంపయ్య, సికిందర్, సురేష్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీలో ప్రతిభ కనబర్చిన కీర్తన

చిన్నగూడూరు, నవంబర్ 11, ప్రభాతవార్త:

చిన్నగూడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని జి.కీర్తన జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో ద్వితీయస్థానం సాదించింది. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఎట్టి పరిస్థితుల్లోనూ ముప్పు/అవకాశం అనే అంశంపై గెజిటెడ్ హెడ్‌మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీలో పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా కీర్తన ప్రతిభ కనబర్చి రెండవ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాద్యాయులు ఎం.ఎ రెహమాన్, ఉపాద్యాయులు, సిబ్బంది ఆమెను సత్కరించి అభినందించారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కొత్తగూడెంలో ఏర్పాటు చేయాలి

బయ్యారం, నవంబర్ 11, ప్రభాతవార్త:

మండలంలోని కొత్తగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం తహశీల్దారుకు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో రైతులు పద్దెనమిది ఏకరాల్లో మొక్కజొన్న పంట వేశారని, తీరా పంట చేతికి వచ్చే సమయానికి అకాల వర్షాలతో రైతులకు పంటనష్టం జరిగిందన్నారు. కొనుగోలు కేంద్రాలు సూదుర ప్రాంతాల్లో పెట్టడం వలన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇదే అదునుగా భావించిన ప్రైవేట్ వ్యాపారస్థులు తమకు ఇష్టం వచ్చిన ధరకు కొనుగోలు చేస్తూ రైతులను మోసం చేస్తున్నారన్నారు. మండలంలోని కొత్తగూడెం, రామగుండాల పంచాయతీల పరిధిలో కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేసి ప్రభుత్వం ప్రకటించిన మద్ధతు ధర క్వింటాల్‌కు ఇరువైనాలుగు వందలకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పూణెం బిక్షం, వెంకటేశ్వర్లు, రైతులు మోహన్, బాలకృష్ణ, రామ్మూర్తి, రాజు, నవీన్, మోహన్, రామ్మూర్తి, మనోజ్, బాబు, శరత్ పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉద్యమకారుల సంఘం వర్కింగ్ ప్రసిడెంట్‌గా నాగేశ్వరరావు

గార్ల, నవంబర్ 11, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంఘం వర్కింగ్ ప్రసిడెంట్‌గా గార్ల మండలానికి చెందిన మలిదశ ఉద్యమకారుడు భూక్య నాగేశ్వర్‌రావును రాష్ట్ర ఉద్యమకారుల సంఘం గౌరవ అధ్యక్షులు పిడమర్తి రవి ఎంపిక చేసినట్లు తెలిపారు.